నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 04, మార్చి 2023 16 పేజీలు





2లో...

# కేంద్రంపై.. కన్నెర్ర

అడ్డూ అదుపు లేకుండా గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచుతూ పేదలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు కన్నెర్ర జేశారు. అన్ని మండల కేంద్రాల్లో వేలాది మంది మహిళలు ఖాళీ సిలిండర్లతో రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, వంటా వార్పు వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ.. పెరిగిన గ్యాస్ ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్మునంతా మోడీ సర్కార్ పెద్దలకు కూడ బెడుతుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోరెత్తిన నిరసనలు
- వంట గ్యాస్ ధరలు మరోసారి పెంచడంపై ఆగ్రహం
- ఖాళీ సిలిండర్లతో రోడ్లపైకి వచ్చిన నిరసనలు
- నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి





వివరాలు లోపలి పేజీల్లో...



## రాజకీయ చక్రబంధంలో.. గొల్ల కురుమలు

- మళ్ళీ గందరగోళంగా మారిన గొర్రెల పంపిణీ
- మరో 30 రోజులు గడిస్తేనే గ్రౌండింగ్
- గ్రౌండింగ్ చేయకుండానే రెండు కోట్ల నిధులు డ్రా
- తలలు పట్టుకుంటున్న అధికారులు
- చెల్లించిన డీడీలు తిరిగి ఇవ్వాలని పట్టుబడుతున్న లబ్ధిదారులు
- దాటవేసే ధోరణిలో అధికారులు

**గుండాల, ప్రభాతవార్త :**
మరో మారు రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్న వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మూడు అడుగుల ముందుకు ఆరడుగుల వెనుకకు అన్న చందంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం సాగుతుంది. ఏండ్లు గడిచిపోతున్న గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయకలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా అక్కడ పాలకులకు గుర్తు వచ్చేది ఈ గొల్ల కురుమల సామాజిక కుటుంబాలే.. ఒక్కసారి మాట ఇస్తే తప్పరని భావించిన ప్రభుత్వం గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న మహోన్నత లక్ష్యంతో 2017 సెప్టెంబర్ 2న జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏడాదిలోపే జీవాల పంపిణీ కార్యక్రమాన్ని ముగించాలని ప్రభుత్వం తొలుత భావించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అదికారులు అలసత్వం, నేతల నిర్లక్ష్యంతో ఆరు సంవత్సరాలు గడిచిపోతున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం మొక్కుబడిగా సాగుతుంది.

## నేలరాలుతున్న.. మామిడి పిందెలు

2 లో..

- తేనె మంచు పురుగు నివారణ చర్యలు
- వాతావరణంలో మార్పు అంటున్న అధికారులు
- మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని పురుగు

**నడిగూడెం, ప్రభాతవార్త**
వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఆరుగాలం శ్రమించారు. జనవరిలోనే మామిడి పూత రావడంతో రైతులు సంతోషపడ్డారు. మామిడి కాయలు కూడా





2లో...

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**నల్లగొండ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బొట్టుగూడలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు.



2లో...

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు
రూ. 4.30 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

## రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు


(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో ఎక్కడైనా ఉప ఎన్నికలు వచ్చినయో, అక్కడ తొలుత ప్రభుత్వానికి గుర్తొచ్చేది గొల్ల కురుమలే. ఈ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు నిజాయి తీగా ఉంటారని భావించిన ప్రభుత్వం జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందుకు సంబంధించిన ఉత్తర్వుళ్ళను జారీ చేయడం పరిపాటిగా మారిందే తప్ప దారి లబ్ధిదారుల దరికి మాత్రం గొర్రెల యూనిట్లు ఆశించిన స్థాయిలో అందడం లేదు. అప్పుడు, సప్పు చేసి గొర్రలె కోసం అనేక మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించి ఏండ్లు గడిచిపోతున్న గొర్రెలు అందకపోవడంతో విసిగి వేసారి చెల్లించిన డీడీలు ఇవ్వాలంటూ అధికారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక దాటవేత ధోరణి అవలంభిస్తు న్నారు. కాగా హుజుర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలకు ముందు మలివిడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జీవో నెంబర్ 52 ప్రకారం హుజూర్‌నగర్ గొర్రెలను పంపిణీ చేయాలని, అందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 193ను సెప్టెంబర్ 18,2019 జారీ చేసింది. ఈ గొర్రెల పంపిణీ కార్యక్రమం అదే నెల 25న సంబంధిత మంత్రి చేతులమీదుగా పంపిణీ చేయాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొంది. మల్లి విడత పంపిణీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ముచ్చటగా మూడేళ్ళు గడిచిపోతున్న నేటికి గొర్రెల పంపిణీ కార్యక్రమం ముందుకు సాగడం లేదు. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో 31,882 లబ్ధిదారులకు గొర్రలె యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, కేవలం 18,606 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారు. మరో 13,276 మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేయాల్సి ఉంది. అదే గుండాల మండలంలోసుమారుగా 1,068 లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాల్సి ఉంది. గత అక్టోబర్ నెలలో మునుగోడు ఉప ఎన్నికల దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని, గొర్రలె పంపిణీ బదులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సహాయం జమ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో యూనిట్ విలువ రూ.1.25లక్షలు ఉండగా దాన్ని రూ.1.75లక్షలకు పెంచుతూ మార్గదర్శకాలు జారీ చేసింది. యాదాద్రి జిల్లాలో 7600 మంది లబ్ధిదారులకు సుమారుగా 99.75 కోట్ల నిధులను లబ్ధిదారుల ఖాతాల నుండి సుమారు రూ.1.75 కోట్ల నిధులను డ్రా చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న అధికారులు లబ్ధిదారులు డ్రా చేసుకున్న డబ్బులను ఎలా రాబట్టుకోవాలని సంబంధిత అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా ఉంటే వాస్తవంగా లబ్ధిదారుల ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేసిన ప్రభుత్వం డ్రా చేసుకోకుండా లబ్ధిదారుల ఖాతాలను ఫ్రీజింగ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వం నుండి ఆదేశాలు అందేలోపే అనేక మంది లబ్ధిదారులు జమ అయిన రూ.1.31లక్షలను విత్ డ్రా చేసుకున్నారు. ఏండ్లు గడిచిపోతున్న లబ్ధిదారులకు అందాల్సిన గొర్రెల యూనిట్లు అందకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోనే 643 మంది లబ్ధిదారులు చెల్లించిన డీడీలను తిరిగి తీసుకున్నారు. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక సంఘటనలు ఉన్నాయి. గొర్రెల పంపిణీ పథకంలో 3,269 మంది లబ్ధిదారులకు ఒక్కక్కరు రూ.43,750 చొప్పున డీడీలు తీసి ప్రభుత్వానికి చెల్లించి ఆరు మాసాలు గడిచిపోతున్న అతిగతి లేకుండా పోయింది. సోమవారం ఏకంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి మరో 30 రోజుల తరువాత గొల్ల కురుముల గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించడం జరుగుతుందని వెల్లడించడంతో మరోమారు గొర్రెల పంపిణీ పథకం గందరగోళం పరిస్థితులకు దారి తీసినట్లయ్యింది. గతంలో హుజూర్‌నగర్, మునుగోడు నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు హాడావిడి చేసింది. ఎన్నిక ముగిసిన తరువాత మళ్ళీ గొర్రెల పంపిణీ ముందడుగు వేసిన దాఖలాలు కనిపించడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుజూర్ నగర్ ఉప ఎన్నిక ముగిసిపోయి ముచ్చటగా మూడేళ్ళు గడుస్తున్న తర్వాత మళ్ళీ మునుగోడు ఉప ఎన్నిక రావడంతో గొల్ల కురుముల నుండి వ్యతిరేకత రాకుండా గొర్రెలకు బదులు నేరుగా నగదునే ఖాతాలో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు నుండి ప్రభుత్వం వైపు సానుకూలత వ్యక్తం అయ్యింది. ఇందుకు సంబంధించిన డబ్బులను ఖాతాలో జమ చేసి వారం రోజులు గడవక ముందే లబ్ధిదారుల ఖాతాలను ప్రభుత్వం ఫ్రీజింగ్ చేసింది. లబ్ధిదారుల వాటా కింద చెల్లించిన డబ్బులు తీసుకోలేక ఒకవైపు ఖాతాలో ఉన్న డబ్బులను విత్ డ్రా చేసుకోలేక నిత్యం లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ నెలల తరబడి తిరుగుతూనే ఉన్నా రు. అయినా ప్రభుత్వం నుండి కనకరం కరువైంది. రాజకీయ చక్రబంధం నడుమ మరో మారు గొల్ల కురుమల కుటుంబాలు నలిగిపోతున్న వాతావరణం కనిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమంపై నిర్దిష్టమైన మార్గదర్శకాలను రూపొం దించి మునుగోడు ఉప ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు గొర్రెల పంపిణీకి బదులు నేరుగా ఖాతా లో నగదును జమ చేసి, అందుబాటులోనే జీవాల కాపర్లకు మాంసం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి, సీజనల్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జీవాలకాపరులకు ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సి ఉందే.

## నేలరాలుతున్న మామిడి పిందెలు

(మొదటి పేజీ తరువాయి..)

అదునులో కాసి ఆశించిన దిగుబడి సాధించవచ్చనుకున్నారు. ఒక్కసారిగా వాతావరణంలో ఏర్పడిన మార్పులతో మామిడి తోటల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం మామిడి తోటల రైతులు సమస్యల బారిన పడ్డారు. పూత విరగ పూసినప్పటికీ మామిడి పిందెలు నేలరాలడం ప్రారంభించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉగాది వరకు కాయలుగా ఏర్పడాల్సి న మామిడి పిందెలు నేలరాలుతుండడంతో రైతులు నివారణ చర్యలు చేపట్టారు. హార్టికల్చర్ అధికారులను సంప్రదించి ఏ మందులు పిచికారీ చేయాలో సూచనలు, సలహాలు తీసుకుంటున్నారు. వాతావరణంలో మార్పు కారణంగా మామిడి పిందెలు నేలరాలుతున్నట్లు అధికారులు కూడా గుర్తించారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడం, రాత్రి వేళల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడం, వేకువజామున మంచు కురవడం తదితర కారణాలు మామిడి తోటలను దెబ్బతీస్తున్నాయి. తేనె మంచు పరుగు నివారణ చర్యలను రైతులకు పలుచోట్ల సూచిస్తున్నారు. వాతావరణంలో మార్పుతో పాటు తేను మంచు పురుగు(నల్లి పురుగు) సోకడంతో మామిడి పిందెలు నేలరాలుతున్నట్లు అధికారులు రైతులకు సూచిస్తున్నారు. చాలా చోట్ల ఉద్యానవనశాఖ సిబ్బంది కొరత ఏర్పడింది. దీంతో రైతులు పలువురి సలహాలు, సూచనలు తీసుకుని తేనె మంచు పురుగు నివారించేందుకు మందులను పిచికారీ చేసు _న్నారు. నెల రోజుల వ్యవధిలో ఐదుసార్లు మందులను పిచికారీ చేసినట్లు రైతులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ తేనె మంచు పురుగు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రతి సంవత్సరం జనవరిలో పూత రావడం, ఫిబ్రవరిలో పిందెలు కాయడం, ఉగాది పర్వదినం నాటికి మామిడి కాయలు తయారు కావడం సర్వసాధారణం. ఏప్రిల్, మే మాసాల్లో మామిడి పండ్లు మార్కెట్‌లోకి వస్తాయి. ఈ ఏడాది మామిడి కాయలు ఆశించిన దిగుబడి వస్తుందా అనే సందేహం రైతుల నుండి వ్యక్తమవుతుంది. నల్లి పురుగు అదుపులోకి రాకపోతే పెట్టిన పెట్టుబడి కూడా పూడని పరిస్థితి నెలకొంటుందని తద్వారా అప్పులపాలు కావడం ఖాయమంటున్నారు. మామిడి తోటలను కాంట్రాక్టుకు తీసుకున్న వారు పరిస్థితిని ఊహించుకుని దిగులు చెందుతున్నారు. ఇప్పటికే ఐదుసార్లు మందులను పిచికారీ చేసేందుకు వేల రూపాయలు వెచ్చించారు. ఎక్కువగా మందులను పిచికారీ చేస్తే మరిన్ని పరిస్థితులు ఉత్పన్నమవుతాయని మామిడి తోటల రైతులు ఆలోచనలో పడ్డారు. మామిడి పిందెలతో పాటు పూత కూడా రాలుతుంది. కొన్ని చోట్ల మామిడి చెట్లకు ఇప్పుడిప్పుడే పూత పూస్తుంది. దీంతో దిగుబడి ఎలా ఉంటుందోనని వాపోతున్నారు. మామిడి తోటల సాగుకు రైతులు పెట్టిన పెట్టుబడి పూడాలంటే ఆశించిన దిగుబడి రావడంతో పాటు గిట్టుబాటు ధర లభించాలి. ఎకరానికి 3-5 టన్నులు మామిడి దిగుబడి రావాలంటున్నారు. టన్నుకు రూ. 40 వేల నుండి రూ. 50 వేలు ధర పలికితే తప్ప రైతులు లాభాల బాటలో పయనించే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో అప్పులపాలవక తప్పదంటున్నారు. గత సంవత్సరం కూడా ఆశించిన దిగుబడి రాక మామిడి కాయలకు గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోయారు. మామిడి పండ్లు ప్రియంగా మారాయి. అధిక ధరలు చెల్లించి మామిడి కాయలు, పండ్లు కొనుగోలు చేసుకోవాల్సి న పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది కూడా అదే పరిస్థితులు పునరావృతం అవుతాయా అనే అభిప్రాయం మామిడి తోటల రైతుల నుండి వ్యక్తమవుతుంది. మామిడి తోటల సాగు ప్రతి ఏటా భారంగా పరిణమిస్తుందంటున్నారు. పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో అర్థం కాకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. కొందరు రైతులు మామిడి చెట్లను నరికి వంట చెరుకుకు వినియోగిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. మామిడి తోటలు సాగు చేసిన భూముల్లో వరి, ఆరుతడి పంటలు సాగు చేసుకుంటున్నారు. అంతే కాకుండా మరికొందరు రైతులు భూములను అమ్ముకుంటున్నారు. దీంతో మామిడి తోటల సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతుంది. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడుతుంది. మామిడి కాయలు విరగ కాసినప్పుడు అకాల వర్షాలు, ఈదురు గాలులు వీచడంతో మామిడికాయలు నేలరాలి రైతులు నష్టపోయిన సంఘటనలు అనేకం. అయినప్పటికీ మామిడి తోటల సాగుపై ఆధారపడిన రైతులు నష్టాలను సైతం భరిస్తూ సాగు చేయక తప్పడం లేదు. ఏది ఏమైనప్పటికీ ఉద్యానవనశాఖ అధికారులు అందుబాటులో ఉండి తేనె మంచు పురుగు నివారణ చర్యలకు సూచనలు, సలహాలు ఇచ్చి మామిడి తోటల రైతులను ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.



## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

18 సంవత్స రాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్న వారందరూ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అప్పటికప్పుడే ఇవ్వడం జరుగుతుంనదన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు వచ్చిన ప్రజలతో క్యాంపు ఏర్పాటు, నిర్వహణ, కంటి వెలుగు పరీక్షల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకున్న వారు క్యాంపు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండల్‌రావు, వైద్యులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుని అరెస్టు

### రూ. 4.30 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

నల్లగొండ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త



అక్రమంగా గంజాయి రవాణాకు పాల్పడుతున్న కొండ తేజ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నకిరేకల్ మండల పరిధిలోని తాటికల్ గ్రామంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు నకిరేకల్ ఎస్ఐ రంగారెడ్డి సిబ్బందితో సంయుక్తంగా వెళ్లగా పోలీసులను చూసి వారిలో ఒక నిందితుడు పరారీ కాగా మరొకరిని పట్టుకుని విచారించారు. నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొండ తేజ్‌కుమార్ మరొకరు కలిసి సులభంగా డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో ఇది విశాఖపట్నం జిల్లా నర్సీ ంపట్నం, రత్నంపేటకు చెందిన శ్రీనివాస్ వద్ద నుండి కెజి రూ. 5 వేలు ధర ప్రకారం రూ. 4.30 లక్షలతో 42 ప్యాకెట్ల గంజాయి(84 కిలోలు) కొనుగోలు చేసి హైద్రాబాద్‌లో అము ్మటకు తీసుకు వచ్చి కొనుగోలుదారు అందుబాటులో లేనందున మూడు రోజుల క్రితం తాటికల్ గ్రామ శివారులో గల గడ్డివాములో దాచిపెట్టి శుక్రవారం ఉదయం హైద్రాబాద్‌కు తీసుకెళ్లి ఎక్కువ ధరకు విక్రయించేందుకు గడ్డివాము దగ్గరకు రాగా పోలీసులు గమనించి పట్టుబడి చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి సుమారు రూ. 12 విలువ చేసే 42 ప్యాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన డిఎస్పీ నరసింహారెడ్డి, శాలిగౌరారం సిఐ రాఘవరావు, ఎస్ఐ రంగారెడ్డి, సిబ్బంది వెంకటేశ్వర్లు, మధుకర్, రమేష్‌ను ఎస్పీ అపూర్వరావు అభినందించారు.

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శం

నడిగూడెం, మార్చి 3 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నకేశవాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సర్వేంద్రియానా నయనం ప్రధానమైనందున గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సీఎం కెసిఆర్ కంటి వెలుగు పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామంలో కావాల్సిన వసతులు కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి జిల్లా అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ కలకొండ పుల్లమ్మ, ఎంపిటిసి రణబోతు రమాదేవి రామిరెడ్డి, డాక్టర్ అనిత, ఎంపీవో లింగారెడ్డి, కార్యదర్శి ఉపేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

మునగాల, మార్చి 3 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వర రావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ దగ్గర ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ. 1200లకు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, సైదా, స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, బట్టు నాగయ్య, అనంతు గురవయ్య, కృష్ణారెడ్డి, మంగయ్య, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, నందిగామ సైదులు, వెంకన్న, మల్లయ్య, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించాలి

నడిగూడెం, మార్చి 3 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన నడిగూడెంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. ఎనిమిదేళ్ల క్రితం రూ. 400 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా నేడు రూ. 1177.50లకు పెరిగిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి విధానాలు పేదలు, మధ్య తరగతి ప్రజలను మరింత పేదవారిగా మార్చే విధంగా ఉన్నాయని దుయ్యబట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో గ్యాస్ ధరలు తగ్గుతుంటే ఏ దేశ ంలో లేని విధంగా దేశంలో అధికంగా వంట గ్యాస్ ధరలను పెంచడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా ఉద్యమంలో పేద, వ్యవసాయ కూలీలు, మధ్య తరగతి ప్రజలు, రైతులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, లచ్చయ్య, కళ్యాణ్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, నోసిన కన్నయ్య, అప్పయ్య, రాములు, లక్ష్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# గోడపత్రికల ఆవిష్కరణ

మునగాల, మార్చి 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని రేపాల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 9న నిర్వహించే చక్రతీర్థం, డోపు కార్యక్రమాలు, గ్రామ వెలుగు ప్రజా నాట్యమండలి వారిచే నిర్వహించే పులిపంజా సాంఘిక నాటకాలకు సంబంధించిన గోడప్రతులను శుక్రవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లి ఆదిరెడ్డి, బత్తుల శ్రీను, బెజవాడ సీతారాములు, రావు వీరారెడ్డి, పాముల రాఘవేంద్ర, రాజబాబు, రామలాల్, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిట్యాల, మార్చి 3 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఎంపి కేశవరావు నిధుల నుండి రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, కోనేటి కృష్ణ, రేముదాల లింగస్వామి, నాయకులు జిట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, జామాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, ఎస్‌కె షూకూరు, జిట్ట చంద్రకాంత్, శీల సత్యనారాయణ, దాసరి నర్సింహ, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఆరూరి సత్తయ్య, పోలేపల్లి సత్యనారాయణ, జోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక వికలాంగ కేంద్రంలో అన్నదానం

మునగాల, మార్చి 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ రమాదేవి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వివాహ, పుట్టిన రోజు వేడుకలను ఇటువంటి ఆశ్రమాల్లో చేసుకోవడంతో మానసిక ప్రశాంతత లభించడంతో పాటు వారికి ఒక్క రోజు ఆహారాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యం విజయానికి తొలి సోపానం

నడిగూడెం, మార్చి 3 ప్రభాతవార్త



వైఫల్యం విజయానికి తొలి సోపానమని, విద్యార్థులు వైఫల్యం చెందని సహజమని మానసిక వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురం, సిరిపురం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వైఫల్యం విజయానికి వ్యతిరేకం కాదని, విజయంలో ఒక భాగమేనన్నారు. విద్యార్థులకు పరీక్షలు అనగానే కొంత మేరకు భయం, ఆందోళన కలగడం సహజమేనన్నారు. విద్యార్థులంతా భయాన్ని వీడి ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధించడం తథ్యమన్నారు. విద్యార్థులు సాంకేతికతను పెంచుకుని ఆంగ్లభాషపై పట్టు సాధించాలన్నారు. వైఫల్య గాథలు, మానసిక ప్రశాంతత, సమయపాలన, పుస్తక పఠనం, ఆత్మవిశ్వాసం, పరిపూర్ణతా సాధనా మార్గాలు, యోగా వంటి అంశాలను ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శౌరి, నాగరాజు, చారి, అజీజ్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్, మార్చి 3 ప్రభాతవార్త



పట్టణంలో నూతనంగా పునర్నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కావడంతో ఆలయ అర్చకులు అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకున్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తుల సహకారంతో 350 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదా రమేష్, దాతలు, ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాధంశెట్టి శ్రీనివాసరావు, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, వెంపటి రమణ, యాదా సుధాకర్, సాంబశివరావు, పబ్బా గీత, బండారు శ్రీనివాసరావు, సుశీల, యాదా రాణి, మణి రంజిత్, గుడుగుంట్ల సాయి, కృష్ణవేణి, చల్లా అనసూర్య, గుండా వెంకటేశ్వర్లు, కాటేపల్లి నెహ్రూ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కోమటిరెడ్డి సహకారంతో సిద్ధమవుతున్న పేదవారి కళ్యాణమండపం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



గ్రామ ప్రజల ఆకాంక్ష సర్పంచ్ పట్టుదలతో ఎంపీ కోమటిరెడ్డి సహకారంతో అలనాటి రామన్నపేట శాసనసభ్యులు ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి అంకురార్పణ పొందిన సామాన్యుడి కళ్యాణ మండపం అనివార్య కారణాల రీత్యా ఎట్టకేలకు రెండు దశాబ్దాల అనంతరం గ్రామ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ సోదరుడు జన్నాయికోడే శంకరయ్య కళను సాకారం చేస్తూ గ్రామ ప్రజల కోరికను నెరవేర్చు క్రమంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ పంచాయతీ నిధుల సహకారంతో గ్రామ పంచాయతీ కళ్యాణమండపం నిర్మాణ పనులు ఐరన్ ట్రస్టు పట్టీలను బిగించడం అనంతరం రేకులు వేసి త్వరలో సామాన్యుడి వివాహాది శుభకార్యాలకు అందజేయడం కోసం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ జన్నాయికోడే నగేష్‌కి, వారి పాలకమండలి సభ్యులకు, అఖిలపక్ష నాయకులకు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా రోడ్డుపై వంటవార్పు


వలిగొండ ప్రభాతవార్త:



పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఒకేసారి గ్యాస్ సిలిండర్‌కు రూ.50, కమర్షియల్ సిలిండర్‌పై రూ.350 పెంచి పేద ప్రజలపై పెను భారం పడిందని, బీజేపీ సర్కార్‌కు ఎన్నికల వెళ సామాన్య ప్రజలు గుర్తుకు వస్తారని, ఎన్నికలు ముగియగానే కార్పొరేట్ సంస్థలు గుర్తుకు రావడం సహజమే అని అన్నారు. మోడీ మిత్రుడు గౌతమ్ ఆదానీ నష్టపోయిన కోట్లాది డాలర్ల అవినీతి సొమ్మును, సామాన్య ప్రజల నుంచి రాబట్టేందుకు సిలిండర్ ధరలు పెంచి సామాన్య పేద ప్రజలను దోచి, వారి రక్తం పిండి, దనికులకు పెట్టి గజదొంగలుగా బీజేపీ నేతుల మారిపోయారని విమర్శించారు.

## డ్రా ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్మించిన 4 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కోసం శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో డ్రాను నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నట్లు తహసిల్దార్ బ్రహ్మయ్య, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి పారదర్శకంగా సర్వే నిర్వహించి కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీటీసీ బోరెడ్డి వనజ, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి శైలజ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు స్కీం దళితులందరికి అమలు చేయాలి

### -కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజారత్నం

గుండాల ప్రభాతవార్త:



ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు స్కీమ్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలం అధ్యక్షులు కుమ్మరి కుంట్ల రాజార్నతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గతంలో గ్రామసభలు నిర్వహించి దళితులకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి రుణాలను మంజూరు చేసేవారని, గత మూడేళ్లుగా ఏ ఒక్క దళితునికి కార్పొరేషన్ రుణాలు అందకుండా పోయాయని ఆయన ఆరోపించారు. దళితునికి కార్పొరేషన్ రుణాలు అందకుండా పోయాయని ఆయన ఆరోపించారు. దళితుల పేరు చెప్పుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు దళితులకు ఇచ్చిన హామీలన్నిటిని ఎన్నికల లోపు అమలు చేసి నిజాయితీని చాటుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, భూమిలేని నిరుపేదలందరికీ మూడెకరాల భూమిని ఇవ్వాలని, త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో దళిత సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకునే దళిత లబ్ధిదారుల నుంచి డిడిల రూపకంగా నయా పైసా తీసుకోకుండా ఉచితంగా సర్వీస్ కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ దళితులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిలువుగా మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సీపీయం నిరసన

మోత్కూరు, ప్రభాతవార్త :



కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం మరోసారి సామాన్యుల మీద ధరల పెనుభారాన్ని మోపిందని, పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరతో సామాన్యులు జీవనం సాగించే పరిస్థితి లేదని, పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద నిరసన తెలిపి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ .. గతంలో సిలిండర్ ధర రూ.1105లు ఉంటే పెరిగిన రూ.50ల సిలిండర్ ధరతో ప్రస్తుతం రూ.1150 పెట్టి సిలిండర్‌ను కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందని, సామాన్య కుటుంబం ధరల పెరుగుదలతో జీవనం ఎలా సాగిస్తారని, కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వానికి పేద, మధ్య తరగతి ప్రజల జీవన పరిస్థితులు పట్టవని, వెంటనే పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జిల్లా నాయకులు కూరెళ్ళ రాములు, కందుకూరి నర్సింహా, పిట్టల చంద్రయ్య, తాటి కర్నకర్, మాండ్ర చంద్రయ్య, లక్ష్మి, చిందం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

### -డీసీసీబీ చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి

గుండాల, ప్రభాతవార్త :



గ్రామీణ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని డీసీసీబీ చైర్మన్, తెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని వెల్మజాల గ్రామంలో గొంగిడి మహేందర్‌రెడ్డి యువసేన సారథ్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఆ కోణంలో పార్టీల తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించాలని అన్నారు. క్రీడామైదానంలో క్రీడాకారుడిగా మారి కొంతసేపు కబడ్డీ ఆడడంతో అటు క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఇటు అధికార యంత్రాంగానికి, చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పీటీసీ కోలుకొండ లక్ష్మిరాములు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు గడ్డమేరి పాండరి, మందడి రామకృష్ణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బోగాల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సంఘీ బాలకృష్ణ, స్థానిక ఎంపిటిసి సంఘీ అలివేలు వెంకటాద్రి నాయకులు సంఘీ బాలకొమరయ్య, జంపాల కొమరయ్య, బండారు శ్రీనివాస్, అట్ల రంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణదాతగా నవీన్

### -29 సార్లు రక్తదానం చేసిన వైనం

మోత్కూరు, ప్రభాతవార్త :



హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో సరళ అనే గర్భిణీ మహిళలకు ఆపరేషన్ చేయడానికి కావాల్సినంత రక్తం లేకపోవడంతో అత్యవసరంగా రక్తం ఎక్కించాలని గర్భిణీ స్త్రీ కుటుంబసభ్యులకు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు మాతృదేవోభవ .. పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్‌ను సంప్రదించగా వెంటనే స్పందించిన బి (+) పాజిటివ్ రక్తాన్ని దానం చేసి గర్భిణీ మహిళ ప్రాణం కాపాడారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ .. రక్తదానం చేయడంలో యువత చాలా వెనుకబడి ఉన్నారని, మనకు ఏదో అవుతుందనే అపోహ వదిలేసి 18 సంవత్సరాలు, 45 కిలోల బరువు దాటిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చునని సూచించారు. రక్తదానం చేసి మరొక ఇద్దరు ప్రాణాలు కాపాడవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది, కుటుంబసభ్యులకు నవీన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

వలిగొండ ప్రభాతవార్త:




మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ.. మహిళా సాధికారత గురించి సమాజంలో లింగ సమానత్వం గురించి, మహిళలకు ఉన్న చట్టాలను, అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారి శాగంటి శైలజ, గోద దనమ్మ, ఎంఎంసీలు కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, వైధాదికారి డాక్టర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ రాపోలు సునిత, వసంత, బాల విజయ, పద్మావతి, ఉపేంద్ర, సొమెశ్వరి, నాగమణి, బాలమణి, రాణి, కళమ్మ, పుణ్యావతి, శో, మంగమ్మ, శ్రీలత, మహేశ్వరి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం శ్రీసత్యనారాయణస్వామి వారిని దర్శించుకున్న కంచర్ల

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి భువన గిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా శంఖవరం మండలంలోని అన్నవరం శ్రీసత్య నారాయణస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, భారతదేశంలో భారత రాష్ట్ర సమితి రాజకీయంగా ముందుకెళ్ళాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు

## సీపీఐ ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

వలిగొండ ప్రభాతవార్త:



పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్థా వద్ద ధర్న నిర్వహించి ప్రధాని దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుర్కుల వెంటిరెడ్డి, ఎమ్మె లింగస్వామి, సర్పంచ్‌లు కీసరి రాంరెడ్డి, మద్దెల మంజుల నాగరాజు, ఆన్నమెరి శౌరి, మండల రైతు కో ఆర్డినేటర్ మమత, ఎడవేల్లి శాంతికుమార్, ఎమ్మె లక్ష్మయ్య, పబ్బు స్వామి, సీపీఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, కే.శ్రీనివాస్, కే.సురేష్, కే.రాంచందర్, డి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పాల ఉత్పత్తి దారుల నూతన భవన నిర్మాణం కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రూ.2లక్షల నిధులను శుక్రవారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం సొసైటీ చైర్మన్ ముత్యాల కృష్ణమూర్తి, డైరెక్టర్లు శివర్తారి జహంగీర్, రెబ్బ సత్తయ్య, తోట కృష్ణ, కొండ శ్రీశైలం, రెబ్బ నర్సింహులు, కో.ఆప రేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ సర్పంచ్ సింగం వెంక టేశం, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనె జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి కాడయ్య, టిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ పల్లపు మహేందర్, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పల్లపు నర్సింలు, ఒర్సు బిక్షపతి, గోనె దుర్వాసులు, తూటి స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలి

చిట్యాల, మార్చి 3 ప్రభాతవార్త

క్రమం తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వ హించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల ప్రగతి సామర్థ్యాలను తనిఖీ చేశారు. మద్యాహ్న భోజన వివ రాలు, రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచ నలు చేశారు. ఆమె వెంట క్లస్టర్ రిసోర్స్ పర్సన్ జాను, కిషోర్ తదితరులు ఉన్నారు.

## నూతన గుడి నిర్మాణం చేపట్టాలని వినతి

### -సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని రామారావు గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి త్వరగా చూపాలని స్థానిక ముదిరాజ్ కుల సంఘ నేతలు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాసనమండలి ఉప సభాపతి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అద్యక్షులు బండా ప్రకాష్ ముదిరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. గుండాల మండలం రామారంలో ముదిరాజ్ పారిశ్రామిక సహకార లిమిటెడ్ వాటి కార్య కలాపాలకు, నిరుపేదలైన ముదిరాజ్ కుటుంబసభ్యుల శుభ కార్యాలయాలకు ఉపయోగపడే విధంగా ఒక భవనం నిర్మించాలని, అలాగే ముదిరాజ్ కుల దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో ప్రభుత్వ నిధులు ప్రత్యేక చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు కనగంటి సత్తయ్య, రామారం ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షులు బండారు మత్యగిరి, మత్య కార్మిక శాఖ అధ్యక్షులు బండారు కుమార్, కనగంటి ఉప్పలయ్య, పిట్ల నర్సయ్య, బోయిని శ్రీను, కల్వల అంజయ్య, చొప్పరి బిక్షం, పండుగ తిరుమలయ్య, పండుగ సత్తయ్య, కనగంటి దేవరాజ్, రేగుల కొండయ్య, కనగంటి సత్తయ్య, బండారు పాండు, బోయిని సాయిలు, చొప్పరి నరేష్, పండుగ కృష్ణయ్య, బండారు యాకయ్య, బోయిని ఆంజనేయులు, పండుగ రమేష్, బండారు రమేష్, బండారు మధు, రేగుల నవీన్, యాకయ్య ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను అవమానిస్తున్న టిఆర్ఎస్

అనంతగిరి, మార్చి 3 ప్రభాతవార్త

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల గురించి తెలంగాణ చరిత్ర పుస్తకాల్లో పెట్టకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరులను అవమానిస్తుందని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయనపై పెట్టిన కేసులను నాంపల్లి కోర్టు కొట్టివేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో తొలి తుపాకీ తూటాకు ఎదురు నిలిచిన వ్యక్తిగా తనకు చాలా గర్వంగా ఉందని, తన జీవితంలో మరపురాని సంఘటన అన్నారు. తెలంగాణ చరిత్ర పాఠ్య పుస్తకాల్లో తన పేరు లేకపోవడం అత్యంత భాదాకరమన్నారు. నిజమైన ఉద్యమకారుల పేర్లను విస్మరించారని, తనతో పాటు ఎందరో విద్యార్థి నాయకులు జైలు జీవితం గడిపారని, ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా లక్షలాది మంది విద్యార్థులతో విద్యార్థి గర్జన నిర్వహించామని, ఛలో అసెంబ్లీ, రైల్‌రోకో, సాగరహార పాదయాత్ర, మానుకోట సంఘటన, సైకిల్



యాత్ర, వంటా వార్పు, ఛలో ఢిల్లీ, సంసద్ యాత్ర వంటి కార్యక్రమాల్లో ఓయు జెఎసి అధ్యక్షుడిగా కీలకపాత్ర పోషించానన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులపై పెట్టిన కేసులను న్యాయస్థానం కొట్టివేయడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.

## తెలంగాణలోనూ బిజెపిదే అధికారం

చిట్యాల రూరల్, మార్చి 3 ప్రభాతవార్త



ఈశాన్య రాష్ట్రాలు మూడింటిలో జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయదుందుభి మోగించడం పట్ల పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గురువారం రాత్రి ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈశాన్య రాష్ట్ర ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారని, అదే విధంగా రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు రూపని నర్సింహ, ఉయ్యాల లింగస్వామిగౌడ్, పాలకూరి వెంకన్నగౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, సుంకరి మల్లేష్‌గౌడ్, చింతకాయల రాము, పాకాల దినేష్, పల్లపు వెంకటేష్, పాకాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, మార్చి 3 ప్రభాతవార్త



ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్దుడు అన్నారు. మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో శుక్రవారం ఆయుష్మాన్ భారత్ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కార్డు కలిగిన లబ్దిదారుడు అత్యవసర పరిస్థితుల్లో రూ. 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే ఆయుష్మాన్ కార్డును పొంది పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జి అంతటి వెంకటేష్‌గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షుడు బత్తుల వెంకన్నగౌడ్, నాగేంద్రచారి, శ్రీనివాస్, మహేష్, అనిల్, ఈదుల పవన్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణానికి ఎమ్మెల్యే ఆహ్వానించిన రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు

మోత్కూరు, ప్రభాతవార్త :

ఈ నెల 6 నుండి 14 వరకు జరగనున్న మోత్కూరు శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా 6వ తేదీ తెల్లవారు జామున జరిగే భవానీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్‌ను ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా గత 4 నెలల క్రితం ఎమ్మెల్యే రూ.6లక్షలతో మంజూరు చేయించి సీసీ రోడ్డు వేయించినందుకు, ఆలయ సుందరీకరణకు సహకరించినందుకు ఆలయ కమిటీ సభ్యుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బ్రహోత్మవాల ఆహ్వాన పత్రిక అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కారుపోతుల వెంకన్న, బుర్ర యాదయ్య, బుర్ర నర్సయ్య, మొరిగాల రాజయ్య, బయ్యని రాజు, మొరిగాల శ్రీనివాస్, బొల్లెపల్లి సీతయ్య, ఉయ్యాల అంజయ్య, బందెల రవి తదితరులు ఉన్నారు.



# రాజాపేటలో పోలీసు కళాబృందం ప్రదర్శన

**రాజాపేట ప్రభాత వార్త:**



రాచకొండ పోలీసన కమిషనర్ దేవేంద్ర సింగ్‌చౌహాన్ ఆదేశాల మేరకు రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ నేతృత్వంలో యాదాద్రి భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర సహకారంతో యాదగిరిగుట్ట ఏసిపి నర్సింహారెడ్డి, రూరల్ సీఐ నవీన్‌రెడ్డి, రాజాపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డిల పర్యవేక్షణలో శుక్రవారం రాజాపేట మండలంలోని పలు గ్రామాలలోని పాఠశాలలో జాగృతి పోలీస్ కళాబృందం వారు ప్రదర్శనలు నిర్వహించారు. మండలంలోని కురారం, చల్లూరు ఉన్నత పాఠశాలలో గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు వాటికి బానిస కాకుండా ఉండాలని, సైబర్ నేరాలు బారినపడి మోసపోతే వెంటనే 1930కి ఫోన్ చేయాలని, 18 సంవత్సరాలు వయసు కూడా లేని వారు ఎటువంటి వాహనాలు నడపకూడదని మానవక్రమ రమణరెడ్డి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఎటువంటి వాహనాలు నడపకూడదని మానవ క్రమ రమణపడి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే పోలీసు వారికి 100కు డయల్ చేయాలని, షీటీం యొక్క ఉపయోగాలపై, సీసీ కెమెరాల యొక్క ఉపయోగాలపై, బాల్య వివాహాలపై, ర్యాగింగ్ ఇవిటీజింగ్ లపై, రోడ్డు ప్రమాదాలపై, భ్రూణహత్యలపై, చదువు యొక్క విలువపై, మూఢనమ్మకాలపై మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని, ఇంట్లో వారికి చెప్పాలని తదితర అంశాలపై ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారు. పాటల ద్వారా, మాటల ద్వారా అవేర్నెస్ కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, ఏఆర్పిసి భరత్, పిసి లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బంది, కురారం చల్లూరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గల తిరుమలగార్డెన్‌లో ధనావత్ రమేష్ నాయక్, సుజాతల వివాహ వేడుకల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబునాయక్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రోజు వెంకటేష్‌రాజ్, వినోద్‌నాయక్, మోహన్‌నాయక్, నవీన్‌నాయక్, మధు, తరుణ్, సాయికుమార్, సంతోష్,రాజునాయక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శతకోటి హరేరామ నామ జప యజ్ఞంలో పాల్గొన్న వంగపల్లి అంజయ్యస్వామి

**యాదగిరిగుట్ట ప్రభాత వార్త:**



సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్‌లో శుక్రవారం పాండురంగ ఆశ్రమం శత కోటి హరేరామ జప యజ్ఞం నగర సంకీర్తన, అఖండ భజన కార్యక్రమం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దౌలాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం చేసి జ్ఞాపకం అందజేశారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ.. హరే రామ నగర సంకీర్తన పాండురంగ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో గొప్పగా నిర్వహిస్తున్నారని, అందులో జగదేవపూర్ మండల ఆర్యవైశ్య బృందం అగ్ర భాగాన నిలిచి రామ నామాన్ని విస్తరిస్తూ గొప్ప సందేశం ఇస్తున్నారని దౌలాపుర్ గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో శతకోటి హరే రామ నామ జప యజ్ఞం నిర్వహించిన నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, పాలక వర్గం సభ్యులు, కొండపోచమ్మ, దేవాలయం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు బాలరాజు, నాగరాజు, శంకరయ్య నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగిసిన బ్రహ్మోత్సవ సంబురం

**యాదగిరిగుట్ట ప్రభాత వార్త:**


యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అష్టోత్తర శతఘటాభిషేకంతో ముగిసాయి. ఉదయం నిత్య ఆరాధనల అనంతరం స్వామివారికి అష్టోత్తర శతకటాభిషేకమును ఆలయ ప్రధాన అర్చకులు యాజ్ఞాచార్యులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, పారాయనీకులు అత్యంతం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ గీత చైర్మన్ నరసింహమూర్తి డీఈఓ దోర్బల భాస్కర శర్మ, సురేందం రెడ్డి, రఘు, శ్రవణ్ ఇతర ఆలయ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో ఎంతో ప్రత్యేకత కలిగిన శృంగారడోలోత్సవ కార్య క్రమాన్ని రాత్రి నిర్వహించారు. స్వామి అమ్మవారాలను ఊయలలో వేంచేపు చేసి నిర్వహించబడే వేడుక శృంగార డోలోత్సవం. చివరి రోజు కూడా



సాంస్కృతిక కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరం కొనసాగింది. 11 రోజుల బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరగ డంతో ఈఓ గీత ఆలయ చైర్మన్ నరసింహమూర్తిలు సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్స వాలలో తమ వంతు బాధ్యత సేవా కార్యక్రమాలు నిర్వహించిన జర్నలిస్టులకు పోలీసు హోంగార్డు సిబ్బందికి ఆలయ ముఖమంటపంలో సత్కారం చేసి, శ్రీ స్వామివారి ప్రసా, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. దీంతో 11 రోజుల బ్రహ్మోత్సవాలకు తెరపడింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని సంగెం గ్రామానికి చెందిన గోటికే యాదయ్యకి రూ.60వేలు, వరికుప్పల ముత్తమ్మకి రూ.24వేలు చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కావడంతో శుక్రవారం సర్పంచ్ కీసరి రాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉండాడి వెంకటేశం, నాగార్జున, అంజయ్య, సయ్యద్ మదార్, సైదులు, నాగులు, బండి సత్తి, ఎల్లాపల్లి, సత్తయ్య, ఎల్లయ్య, నర్సింహ, కొమిరె వెంకటేశం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ధర్నా

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకే కేటాయించాలని బాధిత కుటుంబాలు తుర్కపల్లి ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 176 మంది దరఖాస్తు చేసుకున్నామని, అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించారని, దరఖాస్తు దారులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనత, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యుడు ఆకుల సతీష్ కుమార్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో దాత భూత్కూరి నర్సిరెడ్డికి సత్కారం

**రాజాపేట ప్రభాత వార్త:**

రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ సంఘ భవనానికి శుక్రవారం కుర్రారం గ్రామ ఉపసర్పంచ్ భూత్కూరి నర్సింహారెడ్డి 10కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో దాత నర్సిరెడ్డిని చేనేత శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి భూపతి శ్రీనివాసులు, కోశాధికారి కన కుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శి చిన్నం బాలరాజు, సురేష్, ఫోటో గ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# బహుపేట దుర్గమ్మ జాతరలో పాల్గొన్న బిజేపీ నాయకులు

**యాదగిరిగుట్ట, ప్రభాత వార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో దుర్గామాత పండుగ సందర్భంగా శుక్రవారం ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి.వి. శ్యాంసుందర్‌రావు, మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయ కులు పడాల శ్రీనివాస్, గుంటుపల్లి సత్యం, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చ య్య, జిల్లా నాయకులు అజ్మీరా కిషన్‌నాయక్, మండల ఇంచార్జ్ రచ్చ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె పోశెట్టి సంతోష్, బూత్ అధ్యక్షులు భాస్కర్‌రాజు, బుడిగె మహేష్, శంకర్, ఉదయ్, మహేష్, తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు.

# నిరంతర శిక్షణతో ఉన్నత స్థాయిలో దివ్యాంగులు

**చిట్యాల, మార్చి 3 ప్రభాతవార్త**



నిరంతర శిక్షణ ఇస్తే దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటారని జిల్లా ప్రత్యేక విద్యా సమన్వయకర్త వంగూరు వీరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా దివ్యాంగ విద్యార్థులకు ఉన్నత స్థాయి ఇవ్వాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు భవిత కేంద్రాని ్న, మండల విద్యా వనరుల కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. భవిత కేంద్ర విద్యాభోదకుడు బోయ శ్రీనివాసులు, సరిత, వరలక్ష్మి, జాన్, కిషోర్, ప్రవళికలు ఉన్నారు.

# గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా తహశీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ధర్నా

*చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త*

కేంద్రంలోని మోడీ సర్కార్ గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోడీ సర్కార్ గ్యాస్ ధరలను పెంచడం మూలంగా పేద, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్, పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కానుగుల వెంటకయ్య, ముప్పిడి శ్రీనివాస్, ఢిల్లీ మాదవరెడ్డి, చిన్నం బాలరాజు, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, బోయ ఇందిరా సంజీవ, బచ్చు రామకృష్ణ, రిక్కల సత్తిరెడ్డి, నర్సింహా, వాకిటి భూపాల్‌రెడ్డి, కొండల్, వేణు, బొంగు జంగయ్యగౌడ్, సుర్వి మల్లేశం, టి.మల్లేవం, అభినందన్‌రెడ్డి, శివకుమార్, పోలోజు



శ్రీనివాసచారి, జెజె.రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, కప్పల శ్రీనివాస్‌గౌడ్, గుండెబోయిన మల్లేశం, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దొడ్డి లింగస్వామి, పాండు, యాదగిరి, సింహాద్రి, ఆంజనేయులు, టేకుల సురేందర్‌రెడ్డి, సుర్కంటి బాల్‌రెడ్డి, మస్తాన్‌బాబు తదితరులున్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 13 సార్లు పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నారా యణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ చేపట్టిన ధర్నాకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళా దినోత్సవానికి గ్యాస్ ధరలను పెంచి మహిళలకు మోడీ గొప్ప బహుమతి ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు 13 సార్లు గ్యాస్ ధరలను పెంచడంతో సామాన్య కుటుంబాలు వంట చేసుకోలేని స్థితిలోకి వెళ్లాయన్నారు. ఇప్పటికైనా మోడీ సర్కార్ పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, టిఆర్ఎస్ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు తదితరులున్నారు.

# చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్‌ను సందర్శించిన డిఎం వెంకటమ్మ

*చౌటుప్పల్, మార్చి 3 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని ఆర్టీసి బస్టాండ్‌ను శుక్రవారం నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రయానికుల సౌకర్యార్థం బస్టాండ్‌లో కల్పించే మౌళిక సదుపాయాలపై పలు సూచనలు చేశారు. మరుగుదొడ్లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రయాణికులు నిల్చున్న ప్రాంతంలో సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే ఫ్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను, చిన్న పిల్లల తల్లుల కోసం బేబీ ఫీడింగ్ రూమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బస పాస్ కౌంటర్‌లో వికలాంగుల రాయితీ, నెలవారి పాసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వికలాంగుల బస్‌పాస్ మేళను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిఎం వెంటకమ్మ, సూపరిండెంట్ నరసింహా, ఎడిసి శ్రీనివాస్, సూపర్‌వైజర్ యాసిన్ అలీ, సిబ్బంది రామచంద్రం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి : డిఇఓ నారాయణరెడ్డి

*బీబీనగర్, మార్చి 3 ప్రభాతవార్త*



రానున్న వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని డిఇఓ నారాయణరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రి ఫైనల్-1 పరీక్షల ఫలితాలను పరిశీలించి అసం తృప్తిని వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అదే విధంగా వెంకిర్యాల గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కొండమడుగు పాఠ శాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్న డిఇఓ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్_మ ఫలితాలు సాధించేలా పాటుపడాఇలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఆయనతోపాటు ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

# చంద్రశేఖర్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ కర్నె దిగ్భ్రాంతి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంకు చెందిన పాత్రికేయుడు కర్నాటి చంద్రశేఖర్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతదేహంను శుక్రవారం సందర్శించి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన అతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయనతోపాటు సర్పంచు సికిల మెట్ల శ్రీహరి, రాపర్తి సురేష్, రాపర్తి వెంకటేశం, ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ తదితరులున్నారు.

# ఉలిక్కి పడ్డ కొండమడుగు

*బీబీనగర్, మార్చి 3 ప్రభాతవార్త*

పట్టపగలే మహిళ మెడ పైనుంచి బంగారు ఆభరణాలను దుండగులు దోచుకుపోయిన సంఘటనతో ఒక్క సారిగా మహిళలు ఉలిక్కిపడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులరాలు తెలిపిన సంఘన వివరాలు ఇలా ఉన్నాయి. జైనపల్లి గ్రామానికి చెందిన దూడల యాదమ్మ తన అక్క అంజమ్మతో కలిసి వైద్య పరీక్షల కోసం కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానకిఇ వచ్చి తిరిగు ప్రయాణం సాగిస్తున్న క్రమంలో గుర్తు తెలియని ఇద్దరు దుండగులు హోండా షైన్ మోటార్ సైకిల్‌పై వచ్చి యాదమ్మ మెడలో ఉన్న సుమారు 4 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కుని పరారు అయ్యారని బాదితులు రోదిస్తూ తెలిపారు. బాదితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

# గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం నిరసన

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 3 ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే ధరలను తగ్గించాలని సిపిఎం ఆలిండియా కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నారాయణపురంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ గ్యాస్, డిజిల్ ధరలను పెంచడం మూలంగా సామాన్యుడిపై పెనుభారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొంతగాని పెద్దులు, గుంటోజు శ్రీనివాసచారి, దోడ యాదిరెడ్డి, దొంతగాని అమరేందర్, చింతకాయల నర్సింహా, పిట్ట రాములు, భిక్షం, కృష్ణమూర్తి, పల్లె యాదిరెడ్డి, గుంటోజు సుదర్శన్, శంకరయ్య, చాడ నర్సింహా, ముకేష్, అంజయ్య, లింగస్వామి, వెంకటయ్య, యాదవరెడ్డి తదితరులున్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : గూడూరు నారాయణరెడ్డి

*బీబీనగర్, మార్చి 3 ప్రభాతవార్త*




విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి సంతోష ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్లకు ఆకర్శితులు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఎలాంటి సహాయ సహక ఆరాలైన అందిస్తానన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈసారపు అచ్చయ్యగౌడ్, డిఇఓ నారాయణరెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, జంగారెడ్డి, సతీష్ నాయక్ తదితరులున్నారు.

# వంతెన నిర్మాణం చేపట్టాలని వినతి

*శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడ రూరల్), మారి 3 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ పరిధిలోని పొట్టిగానితండాలో శిథిలావస్థలో ఉన్న వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ సి.మురళీధర్‌రావుకు ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలు అధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. వంతెన నిర్మాణ అవకశ్యతను స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా వంతెనపై రైతులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుండడంతో రవాణ మార్గానికి అనువైన సౌకర్యం లేకపోవడంతో కాలువపై గతంలో ఉన్న వంతెన పూర్తిగా ధ్వంసమైందని గ్రామస్తుల అభ్యర్థన మేరకు అంచనాలు రూపొందించి పరిపాలన అనుమతులు ఇప్పించడంతో పాటు అవసరమైన నిధులు మంజూరు చేయాలని తన లేఖలో ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు. అమె వెంట సర్పంచ్ మాలోతు అంజమ్మ, గిరిబాబు, మోతీలాల్, అశోక్‌లున్నారు.

# కెసిఆర్ పాలనలో పల్లెలు సమగ్రాభివృద్ధి

**- తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం**

**- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ్ల ప్రకాశ్**



నేరేడుచర్లటౌన్ మార్చి 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు సమగ్రాభివృద్ధి చెందాయని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ్ల ప్రకాశ్ పేర్కొన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో ఎస్‌కెఎస్ ఫంక్షన్‌హాల్‌లో చెరువు సంఘం చైర్మన్ ఎరబోయిన వీరయ్య కూతురు యామిని వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం బిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డిలతో కలిసి విలేకరల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అద్భుతమైన సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణ స్తాయి పెరిగి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రాంతం ఇంకా మ రింత అభివృద్ధి చెందే దిశగా శాసన మండలిలో మంచి వాతావరణంలో చర్చలు జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మత్స్య పారిశ్రామికరంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 3వ స్థానంలో ఉందని, భవిష్యత్‌లో అగ్రస్థానంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తునా న్నమన్నారు. ప్రస్తుతం 4లక్షల 60వేల టన్నుల చేపలు ఉత్పత్తి జరుగుతుందని మత్స్య పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసే విధంగా సభ్యత్వ నమోదును వేగవంతం చేశామని వివరించారు. గతంలో రెండున్నర ఎకరాలలో చేపలచెరువు పెంపకందారులకు సభ్యత్వం ఇచ్చేవారని ప్రస్తుతం ఒక ఎకరం ఉన్నప్పటికీ సభ్యత్వం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం రాష్ట్ర సాధన ఒక ఎత్తయితే రా ష్ట్ర నిర్మాణం మరో ఎత్తని ఈ రెండింటిని సమపాళ్లగా కెసిఆర్ తన ఆర్థిక విధానాలతో పల్లెలకు పునర్ జీవనం కల్పించారన్నారు. రైతులకు ప్రతి పంటకు లక్షల కోట్ల రూపాయలు పంపిణీ చేసి రైతుబంధు పథకం ద్వారా వ్యవసాయాన్ని పండగా చేశాడని కొనియాడారు. వ్యవసాయరంగంలో పంజాబ్ రాష్ట్రంతో తెలంగాణ రా ష్ట్రం పోటీ పడుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. మండల డిప్యూటి చైర్మన్‌గా ఎంపికైన తర్వాత మొట్ట మొదటిసారిగా నేరేడు చర్లకు వచ్చిన సందర్భంగా బండ్ల ప్రకాశ్‌ను రాజ ్యసభ సభ్యుడు బడుగు లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలు పూలమాలలు, శాలువాలతో, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, మారె ్కట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, కల్లూరి సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఇంజమూరి రాజేష్, కొమ్మరాజు వెంకట్, కొమ్మరాజు నరేష్, రూపాని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రతిష్టను దిగజార్చిన మోడీ

**- గ్యాస్ సిలిండర్‌పై మోడీ బొమ్మ అతికించి సరఫరా చేయాలి**

**- మండుటెండలో మహాధర్నాలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



నేరేడుచర్లటౌన్ మార్చి 3 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నాడని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు, మహిళలతోకలిసి మండుటెండలో మహాధర్నాలో నడిరోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విధానాల వలన ఇతర దేశాలలో పౌరసత్వం తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ఆదా ని, అంబానీ, గుజరాత్ ప్రజలుంటే మోడీకి చాలని, రూ.14లక్షల కోట్ల రుణాలు ఎగ్గగొట్టిన వారికి మోడీ క్లిన్‌చిట్ ఇచ్చారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రూ.400లు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను నేడు రూ.1200లకు పెంచారని, ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రేషన్ షాప్ వద్దకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ బొమ్మను ఎందుకు పెట్టలేదని డీలర్‌ను నిలదీసిందన్నారు. గ్యాస్ సిలిండర్‌పై ప్రదాని మోడీ బొమ్మను అంటించి ఇంటింటికి సరఫరా చేఆయాలన్నారు. మోడీ ప్రదానమంత్రి అయిన తర్వాత రూపాయి విలువ పడిపోయి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధిపథం లో నడవాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ లాంటి ముందు చూపుఉన్న వ్యక్తి అయితే దేశం ప్రగతిబాటలో పయనిస్తు ందన్నారు. బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగాపెంచి దేశాన్ని ఆర్థిక సంక్షోభం వైపు తీసుకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులాల, మతాల మద్య గొడవలు సృష్టిస్తూ రానున్న ఎన్నికలలో బిజెపి పార్టీ లబ్ది పొందాలని చూస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వివిధ రకాల నేరాలు మోపుతూ జైలుకు పంపుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. బిజెపి పాలనలో గ్యాస్ సిలిండర్ల ధర పెంపు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. మహాధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, గుగులోతు కృష్ణానాయక్, అమర్‌నాథ్‌రెడ్డి, ముడెం గోపిరెడ్డి, ఎంపిపిలు లక్కుమళ్ల జ్యోతిభిక్షం, పెండెం సుజాత, జడ్‌పిటిసిలు రాపోలు నర్సయ్య, సైదిరెడ్డి, పోరెడ్డి శైలజారెడ్డి, మున్సిపల్‌చైర్మన్లు చందమళ్ల జయబాబు, గెల్లి అర్చన రవి, మార్కెట్ కమిటి చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, దొంతగాని లక్ష్మమ్మ, మార్కెట్ వైస్ చైర్మన్ మురళి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, సహకార సంఘ చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరి పెదసైదులు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార ్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 3వ కౌన్సిలర్ పై దాడి..పోలీసులకు ఫిర్యాదు



మిర్యాలగూడ క్రైం,మార్చి 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీలో అన్యాయం జరిగిదంటూ శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో దరఖాస్తు దారులు అందోళణ వ్యక్తం చేశారు. దరఖాస్తుల విచారణ మొదలు జాబితా తయారీ డ్రా తీయడంలో అవకతవకలు జరిగాయంటూ స్థానికులు అధికారులు, నాయకులను నిలదీశారు. 41వ వార్డు ఎన్‌ఎస్‌పి క్యాంపు వార్డులో లబ్దిదారుల జాబితాను దరఖాస్తుదారులు చించివేయగా తమకు ఇల్లు రాలేదని నెపంతో 3వ వార్డు కౌన్సిలర్ బంటు రమేష్‌పై ఇద్దరు వ్యక్తులు అయనపై దాడి చేశారు. దీంతో కౌన్సిలర్ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దాదాపు అన్ని వార్డుల్లో అందోళనలు, నిరసనల నడుమనే లబ్దిదారుల ఎంపిక పూర్తిచేశారు. అదే విధంగా 41

**అధికారుల నిర్లక్ష్యంపై అందోళన:**

డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ విచారణలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ 39 వార్డు బిఅర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్ కుమారుడు తలకొల శ్రీధర్‌రెడ్డి శుక్రవారం అందోళన చేశారు. దరఖాస్తు దారులతో కలిసి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దర్యాప్తు సక్రమంగా చేయకపోగా అర్హులైన వారి దరఖాస్తులు స్వీకరించాలన్న ఉన్నతాధికారుల అదేశాలను పాటించ లేదన్నారు. దీంతో 65మంది అర్హులున ప్పటికీ కేవలం నలుగురికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు దక్కాయని వాపోయారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని దరఖాసు ్తదారులతో కలిసి కోరారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకేనా...

**ఆందోళన వ్యక్తం చేసిన మహిళలు..**

**రంగంలోకి దిగిన పోలీసులు...**

నల్లగొండటౌన్, మార్చి 3 ప్రభాతవార్త



నలగొండ పట్టణంలోని కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి ఫిబ్రవరి నెలలో దరఖాస్తులను స్వీకరించిన ప్రభుత్వం శుక్రవారం పట్టణంలో 12 ఫంక్షన్‌హాళ్లలో ఆయా వార్డులకు సంబంధించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అర్హత సాధించిన వారి సమక్షంలో డ్రా తీశారు. శుక్రవారం పట్టణంలోని 3,4,5 వార్డుల డ్రాను ఏచూరి గార్డెన్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా తీయటంలో అవకతోకలు జరిగాయని, అన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే వచ్చాయంటూ ఆయా వార్డుల మహిళలు, దరఖాస్తుదారులు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో ఎక్కువ మొత్తంలో ఇండ్లు భూములు ఆస్తులు ఉన్న వారికే జాబితాలో అవకాశం ఇచ్చారని, ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన నిర్వహించారు. డ్రా తీయెద్దని అడ్డుకున్నారు, దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళన నిర్వహిస్తున్న దరఖాస్తుదారులను సముదాయించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అధికారులు



చెబుతున్నప్పటికీ ఆయా వార్డులలో ఎక్కువమంది బిఆర్ఎస్ కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లిస్టులలో పేర్లు ఎక్కువ మొత్తంలో వారే ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మొత్తం 13230 దరఖాస్తులు వచ్చాయి. ఐదు రోజులు పరిశీలించిన అధికారులు 4205 మందిని ప్రాథమికంగా గుర్తించి డ్రా తీశారు. పట్టణంలో మొత్తం48 వార్డులకు గాను ఒక్కొక్క వార్డుకు11 మందికి చొప్పున డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. సుమారు550 పైగా ఇల్లు ఉండడంతో ఎక్కువ మొత్తంలో దరఖాస్తు చేసుకోవడంలో డ్రాలో తమ పేరు లేకపోవడం, చాలామంది నిరాశతో ప్రభుత్వ తీరుకు నిరసన తెలుపుతున్నారు.

# శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాష్‌ముదిరాజ్‌కు ఘన సన్మానం

మిర్యాలగూడ అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని కనకదుర్గఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం కోలా సైదులుముదిరాజ్ అధ్వర్యంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్‌ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటు సైదులు, మురళీ, బంటు శ్రీనివాస్, శ్రీనివాస్, బంటు లక్ష్మినారాయణ, కోల వెంకన్న, పందిరి శ్రీనివాస్, అజయ్య, రాంబాబు, అశోక్, నాగరాజు, రమేష్, మహిళలు జయమ్మ, బంటు కవిత, కప్పల అండాలు, నాగలక్ష్మితో పాటు బంటు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ రూ.500లకు సరఫరా చేయాలి

మేళ్ళచెరువు మార్చి 3 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం రాష్ట్ర మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో,కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో, మహిళ సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో, నిరసనల కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు పై కట్టెలపొయ్యిలతో వంటలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధరను రూ.1250లకు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ రూ.50.0లకు సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నిరుపేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్ కొనలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ,




ఎలమందమ్మ, జమునమ్మ, లక్ష్మమ్మ, శంభమ్మ, రాములమ్మ, సిపిఐ మండల కార్యదర్శి పాపిరెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

మర్రిగూడ, మార్చి 3 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని శుక్రవారం మండల పరిధిలోని శివన్నగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ. 1200లకు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య, కొమ్ము భిక్షమయ్య, మహిళలు గోల్కొండ రాధమ్మ, ఊరుపక్క సువర్ణ, ఊరుపక్క సత్తెమ్మ, ఊరుపక్క వెంకటయ్య, గిరి, అలివేలు, కటికల భారతమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరను తగ్గించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

మర్రిగూడ, మార్చి 3 ప్రభాతవార్త

ప్రధాని మోదీకి ఎన్నికలు అయిపోగానే గ్యాస్ ధరలను పెంచడం ఆనవాయితీగా మారిందని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డిలు విమర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ముందు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ. 1200లకు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, దళిత బంధు జిల్లా కమిటీ సభ్యులు లపంగి నర్సింహా, బచ్చు రామకృష్ణ, నల్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిపి అనంతుల రాజుగౌడ్, వెంకటేష్‌గౌడ్, పందుల రాములుగౌడ్, పందుల యాదయ్యగౌడ్, ఊరుపక్క నగేష్, గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, మారగోని రామన్న, కొల్లులపల్లి యాదయ్య, కృష్ణ, పగడాల యాదయ్య, గోపినాయక్, మహేందర్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ చైర్మన్

నల్లగొండ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ శుక్రవారం పట్టణంలోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి డిప్యూటీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపిపి

నాంపల్లి, మార్చి 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపిపి నిధుల నుండి మంజూరైన నిధులతో చేపట్టిన ప్రహరీ గోడ, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శేషుకుమార్, మాజీ సర్పంచ్ శీలం జగన్‌మోహన్‌రెడ్డి, కడారి శ్రీశైలం, పంచాయితీ కార్యదర్శి శంకర్, మహ్మద్ సలీం, పల్లేటి కరుణాకర్, మహమూద్, భూతం శ్రీను, షహీన్‌పాషా, పల్లేటి స్వామి, అంగన్‌వాడీ టీచర్ ప్రసన్నలత పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపించిన ఎమ్మెల్యే

చిలుకూరు, మార్చి 3 ప్రభాతవార్త ;



మండలంలోని పాలెన్నారం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత మరియు ఆంజనేయస్వామి నూతన దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపనను శుక్రవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేతులమీదుగా మహోత్సకార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన కలిగి ఉండాలనిఅన్నారు. అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. మల్లయ్య యాదవ్‌ని కమిటీ సభ్యులు చాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవసలహాదారులు సపిడి భిక్షం, చైర్మన్ మామిడి చిన్న వెంకయ్య, శ్రీను,వీరస్వామి, లక్ష్మీకాంతయ్య, వెంకట్వేర్లు, సర్పంచ్ శంఖర్, మండవ వెంకటేశ్వర్లు, జానీమియా, ప్రభాకర్, చిన మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

### - శ్రద్ధగా మొక్కలను పెంచాలి

మేళ్ళచెరువు మార్చి 3 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో పల్లె ప్రకృతివనంలో నాటిన మొక్కలకు, హరితహారం కార్యక్రమాలలో గ్రామంలో నాటిన మొక్కలకు శుక్రవారం మొక్కలకు నీరుపోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుసేన్ మాట్లాడుతూ పర్యావరణమును పరిరక్షించాలని, శ్రద్ధగా మొక్కలను పెంచాలని, ప్రతి శుక్రవారం ప్రతి గ్రామపంచాయితీలో మొక్కలకు నీరుపోసే కార్యక్రమం చేపట్టాలని శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పల్లె ప్రకృతివనాలలోని హరితహారం మొక్కలకు నీరు పోయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఎంపివో వీరయ్య, కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి ప్రతిష్ట ఉత్సవాలు



మేళ్ళచెరువు మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలో గల ప్రియా రెయిన్ సిమెంట్ పరిశ్రమ ప్రియానగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం ప్రతిష్ట ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. సుదర్శనయాగములు, హోమములు, పంచామృతాభిషేకములు, మహాపూర్ణా హుతి, భజనలు, గుడిసేవలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో జనరల్ మేనేజర్ గురప్ప దంపతులు, కాలనీలోని అన్ని కుటుంబాల సభ్యులు, అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వేదపండితులు, భక్తులు అధిక సంఖ్యలో

# సామాన్యుడి నడ్డి విరుస్తోన్న కేంద్ర ప్రభుత్వం

హాలియా, (ప్రభాతవార్త). మార్చి 3:
నిత్యావసరాలు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం మహిళలతో కలిసి హాలియా రామాలయం నుంచి బస్టాండ్ వరకు మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కట్టెల పొయితో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో 10, 12 సార్లు గ్యాస్ ధర పెంచారని, బీజేపీ పాలకులకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం



తెలియదని , కులం, మతం వంటి అంశాలతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడిపేందుకు ప్రయత్నిస్తారని ధ్వజమెత్తారు. అంబానీ,



అదానిలకు లక్షల కోట్లు దోచిపెడుదూ పేదలకు పెనుభారం కలగజేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలైన బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రవేటీకరణ చేయడం జరుగుతుందని, అదే విధంగా రైతులకు వ్యవసాయ మోటార్లకు మీటర్లు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. బీజేపీ నాయకులకు మహిళల చేతిలో చావుదెబ్బలు తినే రోజులు తగ్గరలోనేనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ రామలింగయ్య, నల్లగొండ సుధాకర్, మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, రవినాయక్, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, డైరెక్టర్లు ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, రాజేష్‌నాయక్, జినకల ప్రసాద్, నాయకులు బొల్లం రవి, మహిళా మండల అధ్యక్షురాలు గద్దం రమణ, బొడ్డుపల్లి పద్మ, కళావతి, ధనలక్ష్మి, వనజ, జంగాల లక్ష్మమ్మ, మాధవి, శ్రీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం



హాలియా, (ప్రభాతవార్త). మార్చి 3:
అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో గంధం పద్మావతి మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళల ప్రాముఖ్యత గురించి గర్భవతులకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లల, తల్లులకు వివరించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ టి.ఎల్లమ్మను, అంగన్‌వాడీ టీచర్స్, ఖయాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రియా సిమెంట్ మైన్స్‌కు జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు

మేళ్ళచెరువు మార్చి 3 (ప్రభాతవార్త




మండలంలోని రెయిన్ ఇ ండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ పరిశ్రమకు శుక్రవారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆ ధ్వర్యంలో నాగపూర్‌లో జరిగిన వార్షికోత్స వ సదస్సు కార్యక్రమాలలో ప్రియా సిమెంట్ గనుల నిర్వహణ, ప్రణా ళిక బద్ధమైన శాస్త్రీయ పద్ధతులు, సోలార్ పవర్‌ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఆర్గానిక్ వ్యర్థాల ఉత్తమ నిర్వహ ణ, పర్యావరణ పరిరక్షణకు మైన్స్‌లో భారీ స్థాయిలో మొక్కల పెంపకాల పట్ల ప్రియాసిమెంట్‌కు జాతీయస్థాయి లో ఉత్తమ అవార్డును పరిశ్రమ అధికారులకు కేంద్ర గనులశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి చేతుల మీదుగా అవార్డ్‌ను అ ందజేశారు. ఈ కార్య క్రమంలో పరిశ్రమ అధికారులు, టెక్నికల్ విపి వి.ఎం.మూర్తి, మైన్స్ జీఎం శ్రీనివాసరెడ్డి, స్పె షల్ ఆఫీసర్ అమరేందర్, ఇండియన్ బ్యూరో మైన్స్ అధికారులు పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మఠంపల్లి మార్చి 3 (ప్రభాతవార్త



కస్తూరి ఫౌండేషన్ సహకారంంతో మఠంపల్లి మండలకేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదు వుతున్న విద్యార్థినీ విద్యార్థులు 15 మందికి కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్ అ ందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పానుగోతు శ త్రునాయక్ మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్‌వారు గత 7 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, వి ద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, వారి సహకారం పొందిన విద్యార్థులు భవిష త్‌లో మంచి పౌరులుగా ఎదగాలని అపుడే ఆ సంస్థ చేసిన కృషికి ఫలితం ఉంటుందన్నారు.ఈ కార క్రమంలో కస్తూరి ఫౌండేష న్ సభ్యులు గుడిపాటి కోటయ్య, ఎలకపల్లి మహేష్, నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు నర్సింహారావు, అమలారాణి, వీరస్వామి, సీతారాంరెడ్డి, విజయలక్ష్మి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 3 (ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం స్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి,ఆం జనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో విడ్కోలు వేడుకలు

ఎన్‌జీఎస్‌ఆర్ 1: నాగార్జునసాగర్, మార్చి 3 (ప్రభాతవార్త:




మన జీవితంలో విద్యార్థి దశలో మన స్నేహితులతో కలిసి చదువుకున్న రోజులు మనకు మధురానుభూతులు మిగులుస్తాయని ప్రిన్సిపాల్ రజనీకాంత్ అన్నారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీ బీసీ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కలిసి ఉండడంతో పరిచయాలు పెరగడం వివిధ ప్రాంతాల వారితో మంచి సంఘీభావం స్నేహపూరితమైన వాతావరణం కలిగి ఉంటారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, లైబ్రేరియన్ సబిత, అధ్యాపకులు కృష్ణ, జగన్, శ్యాంసుందర్, సునిత్, ధనమ్మ, శ్రీధర్‌రెడ్డి, యాదగిరి, రవి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి మార్చి 3 (ప్రభాతవార్త



మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరు చేసిన నిధులు రూ.8 లక్షలతో డంపింగ్ యార్డుకు వెళ్లే రోడ్డు సిసి పనులను గ్రామ సర్పంచ్ బాణోతు నాగునాయక్ శుక్రవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజూనాయక్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వారన్నారు. ఈ కార క్రమంలో ఉపసర్పంచ్ మాలోతు సత్యవతి, వార్డు మెంబర్లు బాణోతు నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుమారుడిని పరామర్శించిన ఎంపిపి

నాంపల్లి, మార్చి 3 (ప్రభాతవార్త



మండలంలోని బండ తిమ్మాపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బుడిగపాక అంజయ్య కుమారుడు తరుణ్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని బృంగి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి తరుణ్‌ను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కూడా రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుకుమార్, సీనియర్ పంచాయితీ కార్యదర్శి సిలివేరు పెద్దయ్య, టిఎ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే అభివృద్ధి

**మునుగోడు, మార్చి 3 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకు ఒదని టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ మహిళలు బొట్టు పెట్టి నాయకులు తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తరువాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. వృద్ధాప్య పెన్షన్, పక్కా గృహాల నిర్మాణం, ఉచిత విద్యుత్, రూ. 2లకు కిలో బియ్యం లాంటి పథకాలు దేశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ చేసినవేనన్నారు. బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి తెలంగాణ ప్రాంతంలో ఆత్మగౌరవంగా జీవించే విధంగా చేసిన పార్టీ టిడిపి అన్నారు. ఉమ్మడి జిల్లాతో .పాటు ఫ్లోరోసిస్ ప్రాంతమైన మునుగోడు నియోజకవర్గానికి కృష్ణా జలాలను తాగు నీరుగా ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్టిఆర్ పెట్టిన చంద్రబాబు రూపుదిద్దిన తెలంగాణలో బీసీలకు అంకితం చేసిన తెలుగుదేశం పార్టీని రాబోయే



ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కర్యాక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి మాక్కేన అప్పారావు, మునుగోడు మండల పార్టీ కన్వీనర్ రావెల ఆంతోని, చండూరు, నాంపల్లి, గట్టుప్పల్ మండల పార్టీ కన్వీనర్‌లు ఎర్రజెల్ల లింగయ్య, మోగుదాల పార్వతమ్మ, నెట్టు శ్రీకాంత్, నాయకులు ఎండి షరీఫ్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, పగడాల లింగయ్య, మొగుదాల లక్ష్మీనారాయణ, బొడ్డు సత్తయ్య, తడ్క కోటేశ్వర్, ఇటికలపాటి ఆరోగ్యం, పొడపంగి సైదులు, పెట్టుగాల్ల అంజయ్య, పందుల రాములు, నరసింహ, అలెగ్జాండర్, మహేష్. నరేష్, కంప రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సామాజిక స్పృహతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**మునుగోడు, మార్చి 3 ప్రభాతవార్త**

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి కష్టపడి చదివి విద్యతో పాటు సామాజిక స్పృహతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల రీజనల్ కోఆర్డినేటర్ షకీణా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి గణిత పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్‌సీవో, ప్రిన్సిపాల్‌ను పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చేల్లం పాండురంగారావు, ప్రముఖ రచయిత, గాయకులు కస్తల వెంకన్న, చంద్రిక, రేహాన్, జ్యోతి, జబీన్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కేసీఆర్‌ది అరాచక పాలన: జనగాం ఉపేందర్‌రెడ్డి

**బీజేపీ మేలు కోసమే బీఆర్ఎస్ ఏర్పాటు**

ఆలేరు, మార్చి 3, ప్రభాతవార్త: మోడీ, కేసీఆర్‌ది అరాచక పాలన, బీజేపీ మేలుకోసమే టీఆర్ఎస్ ఏర్పాటు అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం న ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ నియంతృత్వంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం పెంచిన ప్రతి రూపాయి మన అభివృద్ధికి ఉపయోగిస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పన్నులు మొత్తం కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను గెలిపించి ఇందిరమ్మ రాజ్యం రావాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్



పార్టీ అధికారంలో ఉంటుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, ఎస్సీసెల్ స్టేట్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి, కొల్లూరు జైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో 7వ బస్సు షెల్టర్‌ను నిర్మాణం



**ఆలేరు, మార్చి 3, ప్రభాతవార్త:**

కీర్తిశేషులు మా తల్లిదండ్రుల జనగాం సుశీలమ్మ నరసింహారెడ్డిల జ్ఞాపకార్థంతో ప్రయాణికులకు బస్సు సౌకర్యం కోసం 7వ బస్ షెల్టర్‌ను లక్ష రూపాయల వ్యయంతో మదనపల్లి గ్రామంలో నిర్మించిన ఐఎన్‌టీయుసీ ఉపాధ్యక్షులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైద్యం దేవాలయాల్లో సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. రానున్న కాలంలో మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో విద్య వైద్యం గ్రంథాలయ దేవాలయం కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, సింగల్ విండో డైరెక్టర్ కట్టె కొమ్ముల సాగర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిండెంట్ విద్యాసాగర్, మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, నీలం వెంకటస్వామి, మహేందర్‌రెడ్డి, గ్యాదపాక దీపిక, శ్రీపాల్‌రెడ్డి, మందనపల్లి సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ప్రచారం



**చిట్యాల రూరల్, మార్చి 3 ప్రభాతవార్త**

పిఆర్‌టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, మాజీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఫణికుమార్, మండల అధ్యక్షుడు బాదం భిక్షపతి, ప్రధాన కార్యదర్శి శరత్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, వెంకటరమణ, సత్తయ్య, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యతో పాటు సామాజిక స్పృహతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని

**మునుగోడు, మార్చి 3 ప్రభాతవార్త**





విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి కష్టపడి చదివి విద్యతో పాటు సామాజిక స్పృహతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల రీజనల్ కోఆర్డినేటర్ షకీణా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి గణిత పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్‌సీవో, ప్రిన్సిపాల్‌ను పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చేల్లం పాండురంగారావు, ప్రముఖ రచయిత, గాయకులు కస్తల వెంకన్న, చంద్రిక, రేహాన్, జ్యోతి, జబీన్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.


# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**కనగల్, మార్చి 3 ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ నరేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే ంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ. 1200లకు పెంచి సామాన ్య ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో బిఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదిమళ్ల సైదులు, కొమ్ము యాదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం పేదల కడుపు కొట్టడమే: ఎమ్మెల్యే

**ఆలేరు, మార్చి 3, ప్రభాతవార్త:**




బీజేపీ ప్రభుత్వం పేదల కడుపు కొట్టడమే బీజేపీ పార్టీ సిద్ధాంతమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం స్థాయి ఆద్వర్యంలో ప్లె కార్డులతో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసింది. అడ్డగోలిగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని, తరుచూ సిలిండర్ ధర పెంచుతూ వంటింట్లో మంట రేపుతున్నది. రానున్న ఎన్నికల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని పేర్కొన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్, మహిళా పట్టణ అద్యక్షులు సీసా మహేశ్వరీ, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, మండల అద్యక్షులు కసాగాల అనసూయ, జడ్పిటీసీ తోటకూరి అనురాధ, రేణుక, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, కుండే సంపత్, దాసి సంతోష్, పల్లె మహేస్, మామిడాల భాను, ఐలి కృష్ణ, పరిదే సంతోష్, పాల్గొన్నారు.

# సౌకర్యాల కల్పనకే మన ఊరు - మన బడి

*నడిగూడెం, మార్చి 3 ప్రభాతవార్త*

పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలను కల్పించేందుకే ప్రభుత్వం మన ఊరు – మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని వల్లాపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో మన ఊరు – మన బడి పనులను శుక్రవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఖబరస్తాన్ ప్రహారీ గోడ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు చంద్రయ్య, నాగేశ్వరరావు, సింగిల్‌విండో



చైర్మన్ పుట్టా రమేష్, ఎంపిటిసి నర్సిరెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంఈవో సలీం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటి రఘునాథస్వామి ఆలయంలో శ్రీరామ కళ్యాణం

*కోదాడ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త*

శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా శుక్రవారం స్థానిక గుంటి రఘునాథ స్వామి ఆలయంలో శ్రీరామ కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారులు రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి రమేష్ – సంధ్య, అనంత చక్రవర్తి – సాయి సౌందర్య దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటచలపతి, చైర్మన్ గునుగుంట్ల రంగయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్ఎస్ రావు, భక్తులు సీత, చక్రశ్రీ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.



# పాఠశాలలను సందర్శించిన హెచ్ఎం మాధవి

*చిట్యాల రూరల్, మార్చి 3 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి, నమోదు వివరాలు, రికార్డులతో పాటు మధ్యాహ్న భోజనం, ఫార్మేటివ్ అసెస్మెంట్ నిర్వహణ, మూల్యాంకనం, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ నమోదు మొదలైన రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ



కార్యక్రమంలో సిఆర్‌పిలు జాన్‌కిషోర్ పాల్గొన్నారు.

# మోదీ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు

*కోదాడ రూరల్, మార్చి 3 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రతి సారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల పిలుపు మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో మహా ధర్నా ఖాళీ గ్యాస్ సిలిండర్లు, నల్ల జెండాలతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ నల్ల దుస్తులతో గ్యాస్ సిలిండర్ మోసుకుంటూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా మహాధర్నాకు చేరుకున్నారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. అసత్య ప్రచారాలతో బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందన్నారు. ఆర్థికంగా ఎదుగుతున్న రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వ వివక్ష చూపుతుందని తెలిపారు. బిజెపి రహిత రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయని, మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో వెనక్కి వెళ్తుందని విమర్శించారు. పేదోళ్ల కడుపు కొడుతున్న బిజెపి పార్టీకి భంగపాటు తప్పదని ఆయన హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ, అంబానీలే మోదీ పాలనలో బాగుపడ్డారన్నారు. నిరుపేదల నడ్డి విరిచే సంస్కరణను బిజెపి తీసుకువస్తుందని, బిజెపి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ధరలు దిగొచ్చే వరకు పోరాటం చేద్దామన్నారు. బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై అనేక భారాలు




పడుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రూ. 400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ. 1200లకు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పట్టణ కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. --

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

*రామన్నపేట, మార్చి3 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సి.పి.యం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ తెలిపారు. పెరిగిన గ్యాస్ ధరలను నిరసిస్తూ శుక్రవారం సి.పి.యం నాయకులు మండల కేంద్రంతో పాటు మునిపంపుల, వెల్లంకిలలో గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ఉపాధి కోల్పోయి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడంతో ప్రజలకు భారంగా మారాయని, గ్యాస్ కొనలేక మహిళలు కట్టెలపొయ్యే శరణ్యమని కట్టెల సేకరణకు మొగ్గు చూపులున్నారని స్పష్టం చేశారు. పొయ్యిల వాడకం అంటూ మళ్లీ మొదటికి వస్తే వాటివల్ల వచ్చే పొగతో మహిళలు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని, అలాగని 1200పెట్టి గ్యాస్ కొనుగోలు చేయాలంటే ఇంటి ఆర్థిక స్తోమత సరిపోక కుటుంబపోషణ మరింత భారమవుతుదన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని లేని యెడల ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేక అశోక్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, కూరెళ్ళ నర్సింహాచారి, బల్గూరి అంజయ్య, వైస్ ఎం.పి.పి నాగటి ఉపేందర్, యాదాసు యాదయ్య, కల్లూరి నగేష్, జంపాల అండాలు, కందుల హనుమంతు, యం.డి రషీద్, ఆవనగంటి నగేష్, గొరిగె సోములు, అప్పం సురెందర్, పిట్టల శ్రీను, మునుకుంట్ల లెనిన్, భావండ్లపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మోటార్ బహుకరణ

*కోదాడ రూరల్, మార్చి 3 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నల్లబండగూడెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కొల్లూరి శేషు శుక్రవారం మోటార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందుకు అందజేశారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సంపులో నీటిని తోడలేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు మంచి నీటి సౌకర్యార్థం అందించినట్లు వారు తెలిపారు. అంతే కాకుండా పాఠశాల ఆవరణలో మొక్కల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం దాతను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్‌రావు, కరుణ, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

# జెడ్పి ఫ్లోర్ లీడర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసన మండలి చైర్మన్

*తిప్పర్తి, మార్చి 3, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్ ఫర్ ది జడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి జన్మదిన వేడుకలు తిప్పర్తి మండల కేంద్రంలో కార్యకర్తలు అభిమానుల మధ్య



అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాశం రామ్‌రెడ్డి స్వగ్రామం మర్రిగూడెంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, పిల్లి రామరాజు యాదవ్, జిల్లాలో ఉన్న పలు మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, ఏనుగు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రొట్టెల రమేష్, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, మోహిజు వెంకట్రాంరెడ్డి, ముత్తినేని నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, కొమ్ముగిరి, కిన్నెర అంజి, లొడంగి వెంకటేశ్వర్లు, మహ్మద్ సోహెల్ అన్సారి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీలేని రుణాలను అందించడంలో విఫలం

## మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

డిండి, మార్చి 2 ప్రభాతవార్త

మహిళలకు వడ్డీలేని రుణాలు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని కందుకూరు, నిజాంనగర్, ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన హాథ్ సేహాథ్ జోడో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ ప్రతి పల్లెలో, ప్రతి గ్రామంలో ప్రతి గూడెంలో ప్రతి మహిళను రైతులను హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా నేరుగా ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.



రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని బాలునాయక్ ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ, రాహుల్ గాంధీ గారు వరంగల్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక మొత్తంలో రెండు లక్షల రుణమాఫీ ఏకధాటిగా రుణమాఫీ చేసే బాధ్యత



అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ అధికార ప్రతినిధి ఎంఎ సిరాజ్ఖాన్, కాంగ్రెస్ పార్టీ డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్పార్టీ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపిటిసి కొర్ర రామ్సింగ్, జాలే నరసింహారెడ్డి, ఏవి రెడ్డి, ప్రతాప్నగర్ సర్పంచ్ జరపుల లక్ష్మితిరుపతి, మాణిక్యమ్మ, మూడవత్ లక్పతినాయక్, జంగా గిరీష్యాదవ్, మూడవత్ భీముడు నాయక్ కేతావత్ బద్యానాయక్, మూడవత్ మల్లేష్నాయక్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, గడ్డమీది సాయి, బలుమూరి లక్ష్మయ్య, బలుమూరి సాయిబాబా, ఎదురుల ఆనంద్ పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపుపై తహశీల్దార్కు వినతి

డిండి, మార్చి 3 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు నల్గొండ జిల్లా భారాసా అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ ఆదేశాలమేరకు డిండి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిండి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి మెమోరాండం అందించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, ఉపసర్పంచి నూకం వెంకటేష్, ఎంపిటిసి భూషిపాక వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు గిరమోని శ్రీనివాస్, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్గౌడ్, తండు చంద్రయ్య, తండు శ్రీను, తండు వెంకటయ్య, బలుముల తిరుపతయ్య, ఎంఎ కలీం, గుర్రం సురేష్, రాజేందర్రెడ్డి, మూడవత్ రవి, ఏసోబు, ఎండిరషీద్, గద్దర్ శ్రీను, నక్క సత్యనారాయణ, ఎం డిబాసిత్, జంతుక రేణయ్య, మాధవరం శ్రీనివాసరావు, పేర్వాల జంగారెడ్డి, శ్రీనివాస్చారి, బండారు నారయ్యగౌడ్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

# కలిమెరను సందర్శించిన అధికారుల బృందం

కట్టంగూర్, మార్చి 3 ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ ఫేజ్2కింద మూడు రోజులపాటు జరిగే శిక్షణలో భాగంగా శుక్రవారం మండలంలోని కలిమెరలో అధికారుల బృందం పర్యటించింది. ఈసందర్భంగా గ్రామంలో ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ, వాడే నీటి నిర్వహణ, ప్లాస్టిక్ నిర్వాహన, మానవ మల నిర్వహణ తదితర అంశాలపై గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎఫ్ఎలకు, విఓఎలకు, సంఘం బంధాల అధ్యక్షులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతిఒక్కరు బాధ్యతను తీసుకొని స్వచ్ఛ పరిశుభ్రతకు సహకరించాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు ఉపయోగించేలా, బహిర్భూమికి బయటకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛభారత్లో భాగంగా పారిశుధ్యం నీటిని మురికి నీటిని వృధా కాకుండా ఇంకుడు గుంటల ద్వారా నీటిని పొదుపు చేసుకోవాలని, ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంట ద్వారా వాడుకుంటున్న నీటిని వృధా కాకుండా నీటినిమళ్లించే స్థలంలో చెట్లను మొక్కలను పెంచుకునే విధంగా వాడుకోవాలని ఎంపిపి సూచించారు. గ్రామంలో వృధాగా పోతున్న మురికి కాలువల నీటిని ఊరిచివర్లో ఒకచోట డంపింగ్ లాగా చేసి ఆ నీటిని భూమిలోకి ఇంకిపోయే విధంగా వాడుకోవాలి వేసవిలో ప్రతినీటిబొట్టు ఎంతో ముఖ్యమైనదని వాటిని కాపాడుకోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని కాపాడుకోగలుగుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఎం జిల్లా కోఆర్డినేటర్ జి. శంకర్బాబు,






ఎండిమొహినొద్దీన్, డి. ప్రభాకర్రెడ్డి, ఇన్చార్జి ఎంపిడిఓ చింతమల్ల చలపతి, ఎంపిఓ మహ్మద్ అథర్ఫర్వేజ్, కలిమెర సర్పంచి పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, రిసోర్స్పర్సన్ నర్సింహాచారి, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, పంచాయితీ కార్యదర్శి కర్నాటి సుష్మ, ఉపసర్పంచి నాగోజు వెంకటాచారి, గాదగోని రామలింగయ్యగౌడ్ పాల్గొన్నారు.

# సర్పంచి, ఎంపిడిఓకు ఉమ్మడి చెక్పవర్

కట్టంగూర్, మార్చి 3 ప్రభాతవార్త

కట్టంగూరు గ్రామపంచాయతీ ఉమ్మడి చెక్పవర్ ఎంపిడిఓకు కల్పిస్తూ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాలను జారీ చేసినట్లు సర్పంచి చెనగోని సతీష్ తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపసర్పంచిపై అవిశ్వాసం నెగ్గడంతో రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఉపసర్పంచి అంతటి శ్రీనును పదవి నుండి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఉపసర్పంచి స్థానంలో స్థానిక ఇన్చార్జి ఎంపిడిఓ చింతమల్ల చలపతికి ఉమ్మడి చెక్పవర్ను కల్పిస్తూ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేసినట్లు సర్పంచి తెలిపారు. ఈ విషయాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో చలపతిని వివరణ కోరగా వాస్తవం అని ధ్రువీకరించారు. సమావేశంలో వార్డు సభ్యులు కాపుగంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్, నిమ్మల యాదయ్య, గోశిక భాగ్యలక్ష్మి, ఐతగోని సునీత, చింతల రష్మీ, చెర్కు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు బోరువేయించిన టిజెఎస్ జిల్లా కన్వీనర్ శ్రీధర్

కట్టంగూర్, మార్చి 3 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీసాయిగోశాలకు మంచినీరు అవసరం ఉండటంతో గోశాల నిర్వాహకులు ఆ విషయాన్ని తెలియజేయడంతో మండలంలోని ఈదులూరు వాస్తవ్యులు, తెలంగాణ జన సమితి పార్టీ నల్గొండ జిల్లా ఇన్చార్జి మారబోయిన శ్రీధర్ బోరు వేయించేందుకు ముందుకు వచ్చారు. గురువారం బోరువెల్ను తీసుకువచ్చి గోశాలలో బోరును వేశారు. ఈసందర్భంగా గోశాల నిర్వాహకులు మారబోయిన శ్రీధర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి గోశాల అధ్యక్షులు తండు సైదులుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బసవోజు వినోద్, తెలంగాణ జనసమితి మండల నాయకులు యర్కల మల్లేష్గౌడ్, జలంధర్, అశోక్, మహేష్, సురేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా నిరంతర నీటి సరఫరాకై మెరుగైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

సూర్యాపేట, మార్చి 3, ప్రభాతవార్త:

మిషన్ భగీరథ ద్వారా నిరంతర నీటి సరఫరాకై మెరుగైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు సంబందంతో ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్లేటోని సమావేశ మందిరంలో స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథపై ఇంట్రా, గ్రిడ్ ఏఈ, డీఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫరాపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలంలో ఎలాంటి త్రాగునీరు ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బాడీస్ పాటిల్ హేమంత్ కేశవ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. మోహన్రావు, మిషన్ భగీరథ ఎస్ప్ సురేష్, ఈఈలు పాపారావు, రామారావు, జడ్పిసీఈఓ సురేష్



కుమార్, ఆర్డీఓలు కిషోర్కుమార్, వెంకారెడ్డి, జిల్లా స్పెషల్ ఆఫీసర్లు డీఈలు, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## మేధస్సుకు పదును పెట్టే సాధనం గణితం

నార్కట్‌పల్లి, మార్చి 3 ప్రభాతవార్త



మన మేధస్సుకు పదును పెట్టి సామర్థ్యాలను పెంపొందించే అద్భుత సాధనమని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయం గణిత శాఖ ఆధ్వర్యంలో "మ్యాథమెటికల్ టెక్నిక్స్ ఆండ్ అప్లికేషన్స్" అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్‌ను ఆయన రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారెడ్డి, ఆచార్య నరసింహ్మారెడ్డి, ఆచార్య కిషన్‌లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్ యొక్క సావనీర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థుల్లో బాల్యం నుండే చురుకుతనం, పరిశీలన, జిజ్ఞాసలను పెంపొందించే సాధనం గణితం అని ఆయన అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరికీ అన్ని రంగాలలో కూడా గణితం ఎంతో ఉపయుక్తమైనదని ఆయన అన్నారు. విద్యార్థులు సర్ సి.వి.రామన్‌ను స్ఫూర్తిగా తీసుకుని పరిశోధన వైపు దృష్టి సారించాలని ఆచార్యులు విద్యార్థులకు సూచించారు. సెమినార్‌కు హాజరయిన గణితజ్ఞులు గణితంలోని వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో నూతన ఉత్సామాన్ని కల్పించారు. సెమినార్ వల్ల తాము ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోగలిగామని విద్యార్థులు తమ స్పందనను కూడా పంచుకున్నారు. కార్యక్రమంలో ఆచార్యులు గిరీష, జ్ఞానేశ్వర్, సుకుమార్‌లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ గా కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. ఆర్ఎస్ అన్నపూర్ణ బుట్టి, ప్రోగ్రాం డైరెక్టర్ డా॥డి. హైమావతి, అధ్యాపకులు డా॥జి. ఉపేందర్, డా॥మద్దిలేటి, డా॥ ఏ. శ్రీనివాస్, డా॥ఎన్. కిరణ్ కుమార్, రామచంద్రు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధికారులు, రిసర్చ్ స్కాలర్స్, అనుబంధ కళాశాలల అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలి: సీఐటీయు

పెన్‌పహాడ్, మార్చి 3, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వీటిని పరిష్కారం చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. మూడు రోజుల నుండి సీఐటీయు ఆద్వర్యంలోనే వివిధ ఐసీడీఎస్ కేంద్రాలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్వాడి ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. తక్షణమే అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ దుర్గ, దేవి, విజయ, లక్ష్మి, ఊర్మిళ, సుజాత, ఆయాలు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ఆదుకోవడంలో తన వంతు సహాయం చేస్తా

తుంగతుర్తి, మార్చి 3, ప్రభాతవార్త:



పేద ప్రజలను ఆదుకోవడంలో తన ఎల్లప్పుడూ ముందుంటూ సహాయం చేస్తానని ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంగెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జటంగి దేవమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## దుర్మార్గపు బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు

తుంగతుర్తి, మార్చి 3, ప్రభాతవార్త:

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మోడీ పాలనలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని ఆమె ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్ర ప్రబుత్వం పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యుగందర్‌రావు, జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు ఎస్ఏ రజాక్, జడ్పిటీసీ దామోదర్‌రెడ్డి, ఎంపీపీ కవితారాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండెగాని రాములు, గౌడ్, చెరుకు సుజనా





పరమేష్, కటకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో నీటిసరఫరా చేయడంలో పాలకులు విఫలం

### బీజేపీ మున్సిపల్ లీడర్ పల్స మహాలక్ష్మీ మల్సూర్ గౌడ్

సూర్యాపేట, మార్చి 3, ప్రభాతవార్త:



పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేయడంలో పాలకులు, మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని 30వ వార్డు కౌన్సిలర్, బీజేపీ మున్సిపల్ ఫోర్ లీడర్ పల్స మహాలక్ష్మి మల్సూర్‌గౌడ్ విమర్శించారు. గత మూడు రోజులుగా పట్టణంలో నీటి సరఫరా లేక పోవడంతో ప్రజలు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడు తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి జగదీష్‌రెడ్డి పట్టణంలోని నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే వేసవిలో పట్టణ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు

కొండమల్లేపల్లి,3మార్చి,ప్రభాతవార్త:



విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టిఎస్‌డబ్ల్యూఆర్‌లో ఇంటర్ విద్యార్థుల విడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వచ్చే వాఇర్షక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ధీటుగా ఎదుర్కొవాలని ,ఉన్నంతంగా ఎదగాలని విద్యార్థులకు మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాద్యాయులు పాల్గొన్నారు. .

## పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్‌బండ వేసింది

### ..ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,3మార్చి,ప్రభాతవార్త:



పేద ప్రజలమీద కేంద్ర ప్రభుత్వం పెద్ద గ్యాస్ బండ వేసిందని దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. తరచూ సిలిండర్ ధరలు పెంచుతూ వంటింటిలో మంట రేపుతున్నదని అన్నారు. డొమెస్టిక్ సిలిండర్‌పై 50రూపాయలు, కమర్షియల్ సిలిండర్‌పై 350రూపాయల చొప్పు పెంచడం ధారుణమైన చర్య అని అన్నారు. దేశంలో వాణిజ్య సిలిండర్‌ల ధరలు పెరగటం ఈ ఏడాదిలో ఇది రెండవసారి అని అన్నారు. ఒక వైపు డీజిల్ ధరలు పెంచి సామాన్యుడి ప్రయాణాన్ని భారం చేసిన మోది ప్రభుత్వం మరోవైపు వంట గ్యాస్ ధరలు పెంచుతూ జేబులు గుల్ల అయ్యే దుస్థితికి తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలు రాగానే 10పైసలు తగ్గించి ,ఎన్నికలు అయిపోగానే 100రూపాయలు పెంచుతున్నారని , బిజెపి పాలనలో సామాన్యుడి జీవితం అగ్యమ్య గోచరంగా తయారయ్యిందని అన్నారు. రోడ్డుపై మహిళలు కట్టెలపొయ్యిపైన వంట చేసి నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌డివో గోపిరాంకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపిలు నల్లగసు జాన్ యాదవ్, వంగల ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, వెలుగురి వల్లపురెడ్డి, మత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, వైస్‌ఎంపిపిలు చింతపల్లి సుబాష్, అర్వపల్లి పరితా నర్సింహ, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కష్ణయ్య, కేసాని లింగారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మునగాల అంజిరరెడ్డి, నేనావత్ శ్రీను, పిఏసిఎస్ చైర్మన్ తుం నాగార్జునరెడ్డి, మహిళలు చేరుపల్లి జయలక్ష్మి, మునుకుంట్ల విద్యావతి వెంకట్ రెడ్డి, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, పొన్నబోయిన భూదేవి సైదులు, ఎన్నిమల్ల నిర్మల, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

కొండమల్లేపల్లి,3మార్చి,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండలంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి అని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆఫీస్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యువకులు రాజకీయాలలో క్రియా శీలక పాత్ర పోషించాలని , వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని అన్నారు. ఈ సమావేశంలో వైస్‌ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, జగన్‌నాయక్, రమవత్ రాజు నాయక్, మంగ్యనాయక్, పెద్దిశెట్టి మహేందర్, చేపూరి కార్తీక్, ఎండి, ఖాదిర్, కుంచల నాగేంద్ర, రామత్ సేవనాయక్, రమేష్‌నాయక్, ఆదిరాల రమేష్, పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

*తుంగతుర్తి, మార్చి 3, ప్రభాతవార్త:*

వైద్య విద్యార్థిని దరావత్ ప్రీతి మృతికి సంతాప సూచకంగా మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళి అర్పించారు. ఈ



సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ ప్రీతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రీతి మరణంపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టాలని అన్నారు. ప్రీతి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, మండల అద్యక్షులు నారయణ, దాసు నాగరాజు, ఎంపీటీసీ ఉప్పుల పద్మ, లింగయ్య, మాజీ సర్పంచ్ అంబటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ అంబటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఏవైసీ అద్యక్షులు లక్ష్మణ్, సుధాకర్, వెంకన్న, మహేష్, నవీన్, లతీఫ్, అజిత్, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*మోతె, మార్చి 3, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గోప తండాకు చెందిన కొర్ర బిక్షం ఇటీవలే క్యాన్సర్‌తో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ కొర్ర తిరుపతి నాయక్ పరామర్శించి ఆర్థిక సమాయం కింద 5000 రూపాయలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సొందు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

*పెన్‌పహాడ్, మార్చి 3, ప్రభాతవార్త:*



గ్రామాల్లో యువత స్వయం శక్తితో ఎదగాలని గ్రామ పంచాయితీ కార్యదర్శి దరావత్ రమేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో మాజీ ఎంపీపీ నల్లపు రామానుజమ్మ శ్రీనివాస్ నూతనంగా సిమెంట్ షాపును ఏర్పాటు చేయ్యగా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ అద్యక్షులు దాచేపల్లి సుధాకర్, టీఆర్ఎస్ మండల నాయకులు నల్లపు శ్రీనివాస్, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, యేసురాజు, దుర్గయ్య, దుగ్గి దశరయ్య, మామిడి వెంకన్న, కనకారెడ్డి, మట్టయ్య, లక్ష్మమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైస్ మిల్లర్ ప్రెసిడెంట్‌గా ఇమ్మడి సోమనర్సయ్య

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా తిరుమలగిరికి చెందిన ఇమ్మడి సోమనర్సయ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రజల మనిషి ఆత్మ బంధువు నిబద్ధత గల వ్యక్తి శుక్రవారం నాడు రైస్ మిల్లర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా రైస్‌మిల్లర్ అసోషియేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు రైస్ మిల్లర్ల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు.

# సంపన్నులకు దోచి పెడుతున్న మోడీ : ఎమ్మెల్యే గాదరి కిషోర్

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వ సంపన్నులైన ప్రధాని అంబానీలకు ప్రజా ధనాన్ని దోచి పెడుతున్నాడని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చౌరస్తాలో మహా ధర్నా నిర్వహించారు. 400 రూపాయలున్న వంట గ్యాస్ ధర ఏకంగా 1205 రూపాయలకు పెంచి ప్రభుత్వం మహిళల పైన ఆర్థికభారం మోపుతుందని చెప్పారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతు బంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, దళిత బందు వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తుంటే చూసి ఓర్వలేని బిజెపి ప్రభుత్వం ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఇవ్వకపోవడం వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. మోడీ,



అమిత్‌షాలు అధికారంలో ఉండి గుజరాత్‌కు చెందిన అదానీ అంబానీలకు గులాంగిరి చేస్తుందన్నారు. కుటుంబమంటే తెలియని మోడీ కుటుంబాల పైన ధరల భారాన్ని మోపుతున్నారని చెప్పారు. మోడీ ఒక డ్రెస్ 8 లక్షలు, విమానం 8 వేల కోట్ల చార్జీలతో జల్సా చేయడమే మోడీకి తెలుసన్నారు. ప్రజల కష్టాలు తెలియని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు. 12 లక్షల కోట్ల రూపాయలు మోడీ కార్పోరేటర్లకు రుణమాఫీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపించినమారిని దేశ ద్రోహులని మాట్లాడుతున్నారన్నారు. 80వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కటట్టి గోదావరి జలాలను మళ్లించి సాగు తాగు నీరు అందించిన ఘనత కెసిఆర్‌కు దక్కిందన్నారు. తిరుమలగిరి మండలంలో దళితులకు దళితబంధు పథకం కింద 2223 కుటుంబాలకు దళిత బందు అందించామని చెప్పారు. బిజెపి కులాల మతాల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, మార్కెట్ కమిటి చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, నాగారం ఎంపిపి పురం మణి వెంకన్న, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, 9 మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి

*పెన్‌పహాడ్, మార్చి 3, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ హాయంలోనే దేశంలో, రాష్ట్రంలోని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, ఏఐసీసీ కమిటీ సభ్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల అవసరాల మేరకు ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ ముందు చూపుతో ఏర్పాటు చేసిన మేనిపెస్టోను గడపగడపకు అందించనున్నట్లు రాహుల్ గాంధీ జూడో యాత్రకు దేశ రాష్ట్ర ప్రజల నుండి విశేష స్పందన లభించిందని దేశ ప్రాంతీయ సమస్యలను తెలుసుకున్న నాయకులు రాహుల్ గాందీ అని అన్నారు. కేంద్ర బీజేపీ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచాయని ఎద్దేవా చేశారు. కేంద్రం గ్యాస్ ధరలను పెంచి పేద మధ్యతరగతి ప్రజల జీవితాలలో ఆడుకుంటున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తూముల సురేష్‌రావు, నాయకులు కొప్పుల వేనారెడ్డి, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, ఆర్తీ కేశవులు, దొంగరి జనార్దన్, మామిడి చంద్రం, జూకూరి గాందీ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యమ్రాన్ని ప్రారంభించిన ఎంపిపి

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామపంచాయతీ కార్యాలయవలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. 18సంవత్సరాల పైబడిన వారందరు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అద్దాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, గ్రామ సపర్పంచ్ కరుణాకర్, క్యాంపు డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, సంధ్యరాణి, బానోత్ యాకుబ్, సరిత,రజిత, యశోద, ఎల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగనివాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

*పెన్‌పహాడ్, మార్చి 3, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పెన్‌పహాడ్, దుబ్బతండా, గాజుల మల్కాపురం, చీదెళ్ల గ్రామాలోట్ల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి ఏఐసీసీ కమిటీ సబ్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అదేవిధంగా లింగాల గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలిగంటి బ్రహ్మయ్య సతీమణి సత్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. అంతకుముందు దూపాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పబ్బతి కోటేశ్వరరావు ఆయన సతీమణి శ్రీదేవి గురువారం రోడ్డు ప్రమాదానికి గురికాగా వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తూముల సురేష్‌రావు, నాయకులు వేనారెడ్డి, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, పెద్దపోలు వెంకటేశ్వర్లు, దొంగరి జనార్దన్, సైదులు, సునీల్, గాందీ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని మోడీ దిష్టిబొమ్మ దహనం

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూర్ వలిగొండ రహదారిపై మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ అదాని అంబానీల తొత్తుగా మారి మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమరుల ధరలు భారీగా తగ్గిన పెట్రోల్, డిజిల్ గ్యాస్‌లపై ధరలు పెంచి సామాన్యులపై భారం మోపుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్బాల్, అశోక్, శ్రీకాంత్, రాజాలు, చంద్రు, ఫయాజ్, యాకన్న, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ మోసం బట్టబయలు

## గుజరాతీలకు రూ. 19 లక్షల కోట్లు దోచిపెట్టారు

## బిజెపి పంచన చేరిన రాహుల్

## క్రూడ్ ఆయిల్ ధరలు ఏనాడు 100 డాలర్లకు మించలేదు

## దేశం యావత్ బిఆర్ఎస్ వైపే

*నల్లగొండ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త*

ప్రధాని మోదీ మోసం బట్టబయలైందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. యావత్ భారతదేశంలో ప్రజల నుండి వసూలు చేసు_్తన్న సొమ్మునంతా గుజరాతీలకు దోచిపెట్టారని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు రూ. 19 లక్షల కోట్ల ప్రజల సొమ్మును అదానీ, అంబానీలకు దోచి పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. అందులో మెజార్టీ మొత్తం తెలంగాణ ప్రజల సొమ్మేనని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది మహిళలు ఖాళీ సిలిండర్లతో నిరసన ప్రదర్శన, ధర్నా, వంటా వార్పు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్ద గడియారం చౌరస్తా వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయంతో పాటు వ్యాపార, వాణిజ్య, గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు





కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా ఫించన్లు, కెసిఆర్ కిట్‌ల వంటి విప ్లవాత్మకమైన సంక్షేమ పథకాలతో ప్రజల నోళ్లలో నిత్యం నానుతున్నారన్నారు. అదే సమయంలో ప్రధాని మోదీ పేరును కూడా ప్రజలు నిరంతరం స్మరిస్తున్నారన్నారు. మోదీ ప్రధానిగా ఎన్నికైన రోజున రూ. 350 ఉన్న ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు రూ. 1200లకు పెరగడమే మోదీని ప్రజలు గుర్తుంచుకోవడానికి కారణమైందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రపంచ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు అప్పుడు, ఇప్పుడూ 100 డాలర్లేనన్నారు. అటువంటప్పుడు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడమేమిటని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బిజెపి పంచన చేరారని ఆయన దుయ్యబట్టారు. ఇద్దరు ఒక్కటై దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. గుజరాత్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎన్నికలు జరుగుతుంటే ప్రచారానికి రాహుల్ గాంధీ ఎగనామం పెట్టడమే ఇందుకు నిదర్శనమని ఆయన విమర్శించారు. మునుగోడులో ఉప ఎన్నికలు జరుగుతున్నప్పుడు భారత్ జోడో యాత్ర పేరుతో తెలంగాణలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ మునుగోడు ఎన్నికల ప్రచారానికి రాకపోవడం వెనుక దాగి ఉన్న మర్మం కూడా రాహుల్‌గాంధీకి, ప్రధాని మోదీకి ఉన్న సంబంధాలే కారణమన్నారు. యావత్ భారత్‌దేశం బిఆర్ఎస్ వైపే చూసు_్తందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో దారిద్ర్య నిర్మూలన జరుగుతుందన్న విశ్వసనీయత దేశ ప్రజల్లో బలంగా పెరిగిందన్నారు. పెరిగిన గ్యాస్ ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, బిఆర్‌ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు జిల్లా శంకర్, కౌన్సిలర్లు, ఎంపిపిలు, జడ్పీటీసిలు, మహిళలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరల పెంపుపై భగ్గుమన్న బిఆర్ఎస్ పార్టీ

*చండూరు,మార్చి3,ప్రభాతవార్త :*



దేశంలో వివిద రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలు అయిపోయిన తక్షణమే వంటగ్యాస్  సిలిండర్ ధరలు భారీగా పెంచి సామానయ ప్రజలపై భారం మోపడం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బిజెపి పార్టీకి అలవాటు అయ్యిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరగోని వెంకన్న అన్నారు. చండూరు మున్సిపల్ పార్టీశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో చండూరు పట్టణ కేంద్రంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ప్రధాన రహదారిపై కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మరగోని వెంకన్న మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై 50రూపాయలు పెంచడం , అదేవిదంగా కమర్షియల్ సిలిండర్‌పై 350రూపాయలు పెంచి ప్రజలపై పెనుభారం వేసిందని అన్నారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ మాట్లాడుతూ గతంలో సిలిండర్ ధరలు పెరిగితే సబ్సిడీ కూడా పెరిగేదని ,ఇప్పుడు బిజెపి పాలనలో సబ్సిడి ఎత్తివేయడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యకమ్రంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథ, ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, ఎఫ్ఏసిఎస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాస్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముడిగె ఎర్రన్న యాదవ్,దోనిపాముల సర్పంచ్ తిప్పర్తి దేవేందర్, నెర్మెట, చొప్పరివారి గూడెం సర్పంచులు నందికొండ నర్సిరెడ్డి, చొప్పరి అనురాధ వెంకన్న, మహిళా సంఘం అధ్యక్షురాలు పెండ్యాల గీత, సంఘపు సువర్ణ, కస్తాల మాజి సర్పంచ్ బొమ్మరగోరి వెంకన్న, మెరుగు అంజయ్య, మెండు ద్రౌపతి వెంకట్‌రెడ్డి వివిద సంఘాల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ

## - నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల విక్రయం

## - పంచాయతీ ఆదాయానికి భారీ గండి

## - చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



*చింతలపాలెం మార్చి 3 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొందరు రియల్టర్లు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి అమాయకులకు ప్లాట్లు అంట గడుతూ కోట్లకు పడగలెత్తుతున్నారు. మండలపరిధిలోని పులిచింతల ప్రాజెక్ట్‌కాలనీ, గుడిమల్కాపురం, దొండపాడు గ్రామాల పరిధిలో అడ్డు అదుపు లేకుండా అనుమతి లేని వెంచర్లు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న రియల్టర్లు యధేచ్చగా అనుమతి లేని వెంచర్లు ఏర్పాటు చేస్తున్నా అధికారయంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోంది. వెంచర్ల ముసుగులో రియల్ వా ్యపారం జరుగుతున్నా పంచాయితీ, ప్రభుత ్వ ఆదాయానికి భారీగ ా గండి పడుతున్నా అంతా మామూలుగా తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. వందలాది ఎకరాలలో రియల్టర్లు అక్రమంగా వెంచర్లు ఏర్పాటుచేసి ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్లాట్లు ను అమ్మకాలు చేస్తున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిబంధనలు గాలికి..ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేసే స్థలంలో యజమానులు 30 ఫీట్ల వెడల్పు రోడ్డును నిర్మించాలి. రోడ్ల చివరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను సిమెంట్, కాంక్రీట్‌తో నిర్మించాలి. కరెంటు స్థంబాలు ఏరా ్పటు చేసి విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకునే ప్రజలకు ఆహ్లాదం కోసం మున్సిపాల్టీ, గ్రామ పంచాయితీల నిబంధనల మేరకు పార్క్‌లను ఏర్పాటు చేయాలి. అందుకు సొంత ఖర్చులతో మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీనికోసం స్థానిక సంస్థలకు 10శాతం స్థలం వెంచర్ యాజమానులు అప్పగించాలి. దీనిని మున్సిపాల్టీలు, గ్రామ ్రపంచాయితీల పేర రిజిస్ట్రేషన్ చేయించాలి. ఈ ఏర్పాట్లు అన్ని చేశాక లే అవుట్ అనుమతులకు దరఖాస్తు చేయాలి. అధికారులు నిబందనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులు మంజూరు చేస్తా రు. అప్పుడు నిర్ణీత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. ప్రస్తుతం ఏర్పాటవుతున్న వెంచర్లలో ఎక్కడ కూడా పై నిబ ంధనలు అమలు కావడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. అధికారులు, పాలకులు నిబంధనలు గాలికి వదిలి రియల్ వ్యాపారులతో కుమ్మక్కయా ్యరని అందుకే వెంచర్ల జోలికి పోవడం లేదని జోరుగా ప్రచారం జరుగుతుంది. పలు అక్రమ వెంచర్లలో అమాయకులకు అడ్డగోలు ధరలకు ప్లాట్లను విక్రయించి వ్యాపారులుసొమ్ము చేసుకుంటున్నారు. అధికారులపై ఒత్తిడి పెరిగినపుడే మొక్కుబడిగా అధికారయంత్రాంగం వెంచర్‌లో హద్దురాళ్లను తొలగించడం, అందులో వేసిన రోడ్లను దున్నడం చేస్తూ కంటి తుడుపు చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు.  వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి పాట్లు తప్పడం



లేదా ..?మండల పరిధిలోని దొండపాడు రెవిన్యూ శివారులో సర్వే నెంబర్ 126, వజినేపల్లి రెవిన్యూ శివారులోని సర్వే నెం. 56లో లేఔట్‌లలో కొంత మంది లబ్దిదారులు ప్లాట్లను కొన్నట్లు సమాచారం. ఇప్పుడు ఆ వెంచర్లు కోర్టు కేసులలో ఉండటంతో లబ్దిదారులకు పాట్లు (తిప్పలు) తప్పడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. కనీస వసతులుకూడా ఏర్పాటు చేయని వెంచర్లకు అధికారులు ఏ విధంగా పర్మిషన్లు ఇస్తున్నారో ఏమో.? ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూడాలి ..